


నేటి దినపత్రిక
సూర్య
ఉత్తరాంధ్ర
శనివారం 6-4-2024
పేజీలు 15
www.suryaa.com
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం
శ్రీకాకుళం

## చేపల బోటులో పేలిన గ్యాస్ సిలిండర్

### 9 మందికి గాయాలు, కేజీహెచ్‌కు తరలింపు



**విశాఖపట్నం, ఏప్రిల్ 5, మేజర్‌న్యూస్ :**మత్స్యకారుల బోటులో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. సముద్ర మధ్యలో చేపల వేట కొనసాగిస్తుండగా బోటులో సిలిండర్ పేలడంతో దాదాపు 9 మంది మత్స్యకారులు గల్లంతయ్యారు. విశాఖ తీరం నుండి 65 నాటికల్ మైళ్ళ దూరంలో ఈ ప్రమాదం సంభవించినట్లుగా తెలుస్తోంది. ఈ ప్రమాదంలో 9 మంది మత్స్యకారులు గాయాల పాలయ్యారు. వీరిలో తీవ్ర గాయాలు పాలైన 5 మంది మత్స్యకారులు, నలుగురు మిగతా 2లో

## పొత్తు పొడవాలి..కూటమి గెలవాలి!

### విశాఖలో కూటమి అభ్యర్థుల తొలి సమావేశం



**విశాఖపట్నం, ఏప్రిల్ 5, మేజర్‌న్యూస్ :** టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థుల సమావేశం శుక్రవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా విశాఖ పార్లమెంట్ కు ప్రత్యేక మేనిఫెస్టో ను శ్రీ భరత్ విడుదల చేసారు. ఈ సందర్భంగా విశాఖ పార్లమెంట్ కూటమి ఎంపీ అభ్యర్థి శ్రీ భారత్ మాట్లాడుతూ పొత్తు గెలవాలి పాలన మారాలి అనే నినాదం తో మేనిఫెస్టో రూపొందించామన్నారు. ఐదు సంవత్సరాలు రాష్ట్రంలో దుర్మార్గపు పాలన నడిచిందని అన్నారు వైసీపీ పాలన లో రాజకీయ నాయకులు ప్రశ్నించే హక్కును కోల్పోయారని, చంద్రబాబుకు వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక అక్రమంగా జైల్‌లో పెట్టారని ఆరోపించారు. విశాఖ పార్లమెంట్‌లో లోక్ సభ , ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలలో కూటమి అబ్యర్థుల మంచి మెజారీటితో గెలుస్తారు అని అశాభావం వ్యక్తం మిగతా 2లో

## సొంత గూటికి కిల్లి

### సోనియా, షర్మిల అధ్యక్షతన కాంగ్రెస్ సత్తా చాటుతాం
### ఏపీలో నియంతృత్వ పాలనకు చరమగీతం పాడుదాం



**నరసన్నపేట, ఏప్రిల్ 5, మేజర్‌న్యూస్ :** సార్వత్రిక ఎన్నికల సమీపిస్తున్న వేళ శ్రీకాకుళం జిల్లా వైఎస్సార్‌సీపీ పార్టీకి కృపారాణి సాకు తగిలింది. కేంద్ర మాజీ మంత్రి ప్రస్తుత వైఎస్సార్‌సీపీ నాయకురాలు వైసీపీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. పీసీసీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల ఆధ్వర్యంలో కడపలో కాంగ్రెస్ పార్టీలో చేరిన కృపారాణి కాంగ్రెస్ తల్లి సోనియమ్మ ఆధ్వర్యంలో చెల్లి షర్మిల అధ్యక్షతన కాంగ్రెస్ సత్తా చాటుతామని, రాష్ట్రంలో కొనసాగుతున్న నియంతృత్వ పాలనకు చరమగీతం పాడుతామని అన్నారు. శ్రీకాకుళం జిల్లా టెక్కలి మిగతా 2లో

## రియల్టర్స్ సేవలో గ్రేటర్ !

- → ఎన్నికల కోడ్‌కు ముందు వర్క్ ఆర్డర్. పనులు ప్రారంభం
- → లంకెలపాలెం సర్వే నంబర్ 141 గెడ్డ వాగులో పనులు
- → బ్రిడ్జి నిర్మాణానికి రూ.19లక్షల జీవీఎంసీ నిధులు
- → సుప్రీం కోర్టు మార్గదర్శకాలకు తిలోదకాలు
- → సమీప కాలనీల కోసమే బ్రిడ్జి నిర్మాణం అంటూ వాఖ్యలు



**పరవాడ, ఏప్రిల్ 5, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ సొమ్ము తో ఏమైనా చేస్తాం అంటూ గ్రేటర్ విశాఖపట్నం పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు వ్యవహ రిస్తున్న తీరు పై సర్వత్రా నిరసనలు వ్యక్తం అవుతు న్నాయి. సరిగ్గా ఎన్నికల కోడ్ కి ముందు రోజు ఓ స్థిరాస్థి వ్యాపారికి లబ్ధి చేకూర్చడం కోసం ఆగమేఘాల మీద రోడ్డు వేయడానికి నిధులు మంజూరు చేస్తూ వర్క్ ఆర్డర్ ను కాంట్రాక్టర్ కు కట్టబెట్టింది. ఎప్పుడూ లేని మిగతా 2లో

## సమతావాది జగ్జీవన్‌రాం

### అనకాపల్లి కలెక్టర్ రవి పట్టన్ శెట్టి



**అనకాపల్లి, ఏప్రిల్ 5, మేజర్‌న్యూస్:** స్వాతంత్ర్య సమరయోధుడు సమతా వాది బాబు జగజీవన్ రామ్ దేశం గర్వించదగ్గ వ్యక్తి అని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి తెలిపారు. శుక్రవారం జగజీవన్ రామ్ 117 వ జయంతి సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ ఉప ప్రధాని స్వాతంత్ర్య సమర యోధుడు, సంఘ సంస్కర్త జగజీవన్ రామ్ చిత్రపటానికి జ్యోతి వెలిగించి పూలమాల వేసి మిగతా 2లో

## రాజన్న చొరవతో విద్యారంగం దరహాసం

### ఎమ్మెల్యే చిత్తశుద్ధికి పాఠశాలలే ప్రత్యక్ష సాక్ష్యం

**సాలూరు, ఏప్రిల్ 5, మేజర్ న్యూస్:** ఏ ప్రాంతం అభివృద్ధి చెందాలన్నా ముందుగా రోడ్లు ఆ తర్వాత విద్యారంగంలో సమూల మార్పులు రావాలన్నా ప్రాథమిక సిద్ధాంతాన్ని వంట పట్టించుకుని ఆ దిశగా అడుగులు వేయడం మొదటి నుండి సాలూరు నియోజకవర్గం ఎమ్మెల్యే పీడిక రాజన్న దొరకు అలవాటు. తన వ్యక్తిగత జీవితంలో చిన్నప్పుడు చదువు కోసం వసతులు లేక తపన ఉన్నప్పటికీ సాకారం చేసుకునే అవకాశాలు లేక మిగతా 2లో



## కమలం మరింతగా జనాల్లోకి వెళ్లాలి

### అభిమానమున్నా, అవగాహన లేకపోతే తికమకే
### నాయకత్వం దృష్టిసారించకపోతే నష్టమే



(మన్యం జిల్లా ప్రతినిధి- జి. గోపాల్ రావు)

**పార్వతీపురం, ఏప్రిల్ 5, మేజర్‌న్యూస్:** దేశంలో విస్తీర్ణంలో రెండో అతిపెద్దదైన పార్లమెంటు నియోజకవర్గం, ఏపీలో ఏకైక ఎస్టి రిజర్వుడ్ స్థానం అయినా అరుకు పార్లమెంట్ స్థానా నిది ప్రత్యేక చరి త్ర. మూ డు జిల్లాలకు చెందిన ఏడు నియోజకవర్గాల సమా హారంగా ఉండి అందులో ఆరు అసెంబ్లీ స్థానాలు ఎస్టీల కు మరొక నియోజకవర్గం ఎస్సీలకు రిజర్వు చేయబడి అత్యధిక ఓటు శాతం గిరిజన మిగతా 2లో



# చేపలో బోటులో పేలిన గ్యాస్ సిలిండర్

మొదటిపేజీ తరువాయి

చిన్న చిన్న గాయాలతో బయటపడ్డారు. బోటులోని సిబ్బంది సమాచారంతో ఘటన స్థలానికి ఇండియన్ కోస్ట్ గార్డ్‌లు చేరుకుని మత్స్యకారులను కాపాడే ప్రయత్నం చేస్తున్నారు. గాయాలపాలైన మత్స్యకారులతో డాక్ యార్డు జెట్టీకి కోస్టుగార్డు నౌక చేరింది. మత్స్యకారులను వెంటనే అక్కడి నుంచి ఆస్పత్రికి తరలించి మెరుగైన చికిత్స అందించే ప్రయత్నం చేస్తున్నారు. వీరికోసం కేజీహెచ్‌లో పడకలను సిద్ధం చేసేందుకు నావికాదళం కసరత్తు చేస్తోంది. మత్స్యకారులను పరామర్శించేందుకు కూడా రాజకీయ నేతలు ఎదురు చూస్తున్నారు.

# 'రియల్టర్స్' సేవలో 'గ్రేటర్'..!

విధంగా జీవీఎంసీ అధికారులు 85వ వార్డు లో ఉన్న గంగిరెడ్ల కాలనీ ప్రజలపై వీరాభిమానం చూపించారు. పాపం వారికి రోడ్డు లేక ఇబ్బందులు పడుతున్నారని ఏకంగా రూ.19 లక్షలు రూపాయలతో రోడ్డు వేయడానికి జీవీఎంసీ అధికారులు నిధులు మంజూరు చేశారు. ఎప్పుడు లేని విధంగా గంగిరెడ్ల కాలనీ ప్రజలపై ఇంత ప్రేమ ఒలక బోస్తున్నరేమిటని ఆరా తీస్తే అసలు విషయాలు వెలుగులోకి వచ్చాయి. గంగిరెడ్ల కాలనీ వాసులకు సరైన రహదారి లేదనే సాకుతో ఓ స్థిరాస్థి వ్యాపారికి లబ్ధి చేకూర్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టే విషయం వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే లంకెలపాలెం సర్వేనెంబర్ 141 లోని గెడ్డ వాగులో గత 16 రోజుల నుండి అనధికార బ్రిడ్జి నిర్మాణ పనులు జరుగుతునన్నాయి. గెడ్డ వాగుల్లో ఎలాంటి నిర్మాణాలు చేయకూడదని ఇప్పటికే సుప్రీంకోర్టు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. దీనికి తోడు రెవెన్యూ అధికారుల నిరభ్యంత ధ్రువీకరణ పత్రం కూడా పొందవలసి ఉంటుంది. అంటే అక్కడ నిజంగా గంగిరెడ్ల కాలనీ వాసులకి రహదారి అవసరం ఉందా లేదా, ఆ గెడ్డ తర్వాత ప్రభుత్వ స్థలం ఏమైనా ఉందా లేక జిరాయితి స్థలం ఉందా అనే అంశాలు పరిగణలోకి తీసుకొని ఆర్డీవో పరిశీలించి జాయింట్ కలెక్టర్ ద్వారా కల్వర్టు నిర్మాణానికి అనుమతులు మంజూరు చేయవలసి ఉంటుంది. కానీ ఇక్కడ ఆ నిబంధనలు ఏమి పాటించకుండానే ఆగమేఘాల మీద ఇప్పటి వరకు గంగిరెడ్ల కాలనీ రహదారి గుర్తుకురాని అధికారులకు ఒక్కసారిగా వారి మీద ప్రేమ ఒలకబోస్తూ రహదారికి నిధులు మంజూరు చేయడం వెనక ఆంతర్యం ఏమిటి అని ప్రశ్నిస్తున్నారు. వాస్తవానికి సర్వేనెంబర్ 141 గెడ్డ వాగు అవతలి వైపు ఎలాంటి ప్రభుత్వ భూములు లేవు. ఓస్థిరాస్తి వ్యాపారికి సుమారు 8 ఎకరాలు జిరాయితి భూమి ఉంది. ఒకవేళ రహదారి నిర్మించాలంటే జిరాయితీ భూమిని భూసేకరణ చేయవలసి ఉంటుంది. మరి భూసేకరణ చేశారా లేదా అన్నది మిలియన్ డాలర్ల ప్రశ్నగా ఉంది.

గంగిరెడ్ల కాలనీకి గతంలోనే పెట్రోల్ బంక్ పక్కనుండి బ్రహ్మాండమైన పక్కా రహదారి ఉంది. ఇప్పుడు మరలా ఇంకో రహదారి గెడ్డ వాగు మీదగా వెయ్యడం వెనక ఆంతర్యం ఏంటో ఇట్టే గమనించవచ్చు. కేవలం ఆ స్థిరాస్తి వ్యాపారికి లబ్ది చేకూర్చడం కోసమే జీవీఎంసీ నిధులతో కల్వర్టు నిర్మాణం జరుగుతుందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. జీవీఎంసీ అధికారులు విడుదల చేసిన వర్క్ ఆర్డర్లో కల్వర్టు ఎంత నిర్మించాలి, సర్వే నంబర్, తదితర వివరాలు పొందు పరచకపోవడం మరో విశేషం. స్థిరాస్తి వ్యాపారికి లబ్ధి చేకూర్చే విధంగా గెడ్డ వాగులో ఏర్పాటు చేస్తున్న కల్వర్టు నిర్మాణం పై అనకాపల్లి జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని విచారణ జరిపి నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న కల్వర్టు పై చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు

# సమతావాది జగ్జీవన్‌రాం

మొదటిపేజీ తరువాయి

అంజలి ఘటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆయన 1908 ఏప్రిల్ 5 తేదీన బీహార్ లోని భోజపురి జిల్లా చంద్వా లో జన్మించారని తెలిపారు. భారత పార్లమెంటులో నలభై ఏళ్ళపాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉపప్రధానిగా దేశానికి సేవలు అందించారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి బి.దయానిధి, సాంఘిక సంక్షేమ శాఖ ఏడి అజయ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా ప్రజలు సహకరించాలి

**గరుగుబిల్లి, ఏప్రిల్ 5, మేజర్‌న్యూస్:** త్వరలో జరగనున్న సార్వ త్రిక ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రజలు సహకరించాలని చినమేరంగి సర్కిల్ ఇన్స్పెక్టర్ మంగరాజు కోరారు. మండల పరిధిలోని రావివలస గ్రామములో త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి శుక్రవారంరాత్రి ఎన్నికల ప్రక్రి యకు వికాసం కలిగిస్తే జరిగే పరిణామాలు తీవ్రంగా ఉంటా వాతావరణంలో ఎన్నికలు జరిగేలా ప్రజలు సహకరిం చాలని కోరారు. అదేవిధంగా గ్రామాల్లో చిన్న చిన్న విషయాలకు గొడవలు పడి పోలీస్ స్టేషన్ లు, కోర్టుల చుట్టూ తిరగ వద్దని హితవు పలికారు.

# సొంత గూటికి కిల్లి

మొదటిపేజీ తరువాయి

మండలం పోలవరం గ్రామంలో 1979 నవంబర్ 19వ తేదీన జన్మించిన కిల్లి కృపారాణి ఆంధ్ర యూనివర్సిటీ నుండి వైద్య డిగ్రీలు పొంది మంచి వైద్యురాలుగా పేరు పొందారు. రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరి రాజకీయ ప్రస్థానం ప్రారంభించారు. తదనంతర పరిస్థితుల్లోవైయస్ఆర్సీపీలో చేరి నేడు మళ్ళీ కాంగ్రెస్ పార్టీలో చేరడం విశేషం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కనుమరుగైన కాంగ్రెస్ పార్టీకి జవసత్వాలు నిలబెట్టేందుకు పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల ఆధ్వర్యంలో అడుగులు పడుతున్నాయి అనడానికి రాష్ట్రంలో మారుతున్న సమీకరణాలేనిదర్శనం. రాష్ట్ర విభజన ఫలితముగా ఆంధ్రప్రదేశ్ ప్రజల అసహనముతో ఏపీలో కాంగ్రెస్ పార్టీ కనుమరుగయ్యింది. విభజన జరిగి 10 సంవత్సరాల పూర్తి కావస్తున్న కాంగ్రెస్పై ద్వేషం అదే రీతిలో ప్రజలు ప్రాస్పటిస్తున్నారు. అయితే రాజన్న బిడ్డవైయస్ షర్మిల కాంగ్రెస్ పగ్గాలు చేపట్టిన తర్వాతరాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పునరుత్తేజం పొందుతుందని విశ్లేషకులు అభిప్రాయము. దానికి కారణం సీనియర్ నాయకులైనటువంటి కొంతమంది తిరిగి కాంగ్రెస్ పునః ప్రవేశం పొందడమే నిదర్శనం. శ్రీకాకుళం పార్లమెంట్ మాజీ సభ్యురాలు కిల్లి కృపారాణి వైయస్సార్సీపిలో ఇమడలేక ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో వైయస్ షర్మిల సమక్షంలో కండువా కప్పుకున్నారు. కారణాలు ఏవైనాకాంగ్రెస్ పార్టీ పునర్జీవనంమొదలైందని చెప్పవచ్చు. కిల్లి కృపారాణి 2004వ సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీలో చేరి తెలుగుదేశం ఎంపీ అభ్యర్థి కింజరాపు ఎర్రం నాయుడు పైపోటీ చేసి ఓడిపోయారు. తిరిగి 2009 ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ లోక్ సభ అభ్యర్థిగా రంగంలోకి దిగి నాలుగు సార్లు తిరుగులేని అధికారముతో విజయాన్ని సాధించిన కింజరాపు ఎర్రంనాయుడు భారీ మెజారిటీతో ఓడించారు. లోక్ సభ అడుగుపెట్టిన వేలా విశేషం కలిసి వచ్చి కేంద్ర మంత్రివర్గంలో ఐటీ కమ్యూనికేషన్ల మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టారు. తిరుగులేని నేతగా ఢిల్లీలో చక్రం తిప్పారు. శ్రీకాకుళం జిల్లా పేరును ఢిల్లీలో వినిపించేటట్టు చేశారు. 2014 సంవత్సరంలో జరిగిన రాష్ట్ర విభజన ఫలితంగా కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఘోర పరాజయాన్ని పొందడం. కాంగ్రెస్ నేతలు ఛరో వైపు పార్టీలు దూకడం జరిగింది . అదే పరిస్థితిలో కిల్లి కృపారాణి సైతం వైయస్సార్ బిడ్డ జగనన్న పార్టీ వైఎస్సార్సీపీలో చేరి పార్టీలో కొనసాగుతూ వచ్చారు. ఇటీవల జరిగిన పరిణామాలతో పార్టీలో తనకు చిన్నచూపు చూస్తున్నారని రాజకీయంగా అనగదొక్కడానికి ప్రయత్నాలు మొదల య్యాయని విశ్వసనీయత లోపించిన పార్టీలో ఉండడం నిరార్ధకమని అవమానాన్ని భరించలేక వైయస్సార్సీపీని వీడి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చు కున్నారు. తిరిగి మాతృ పార్టీలోకి చేరిపోవడం టకటక జరిగిపోయాయి. రానున్న రోజుల్లో శ్రీకాకుళం రాజకీయ ముఖచిత్రం ఎటువైపుకు పయనిస్తుందో వేచి చూడాలి. జిల్లాలో అధిక శాతం కలిగిన కాళింగ సామాజిక వర్గానికి చెందిన బలమైన నేతగా కృపారాణి కు గుర్తింపు ఉంది. అధికార పక్షానికి అధికారం దక్కనివ్వకుండా చేసేందుకు కృపారాణి తన పాత్రతో ప్రజల్లోకి వెళ్ళనున్నారని వైసిపి తన గొయ్యిన తానే తవ్వుకున్నట్లు అయిందని స్థానిక నేతల అభిప్రాయం. మాజీ కేంద్రమంత్రిగా జిల్లాలోని అన్ని నియోజకవర్గాల తోనూ సామాజికపరంగా కుల సంఘాల తోనూ కృపారాణి కి సాన్నిత్యం ఉండడం. రానున్న ఎన్నికలలో పరిస్థితులు ఎలా మారుతాయో అని నేతలు తలలు పట్టుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీ నుండి టెక్కలి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా కృపారాణి పోటీ చేస్తారని ప్రచారం ఊపు అందుకుంది. ఏం జరుగుతుందో వేచి చూస్తే అర్థమవుతుంది

# కమలం మరింతగా జనాల్లోకి వెళ్లాలి

మొదటిపేజీ తరువాయి

చెందినదిగా ఏర్పడింది. ఇకపోతే విషయానికి వస్తే అరకు పార్లమెంటు స్థానం నుండి ఇంతవరకు బిజెపి పార్టీ కమలం గుర్తుపై ప్రధాన ప్రత్యర్థి గా పోటీ చేసిన సందర్భం లేదు. పార్లమెంటు పరిధిలో ఓటర్లకు ఇప్పటివరకు వస్తున్న హస్తం, సైకిల్, ఫ్యాన్ గుర్తులు అలవాటు పడి ఉన్నారు. మైదాన ప్రాంతాలలో తప్ప మారుమూల గ్రామాలు గిరిజన గ్రామాలలో కమలంపై ఆ మేరకు అవగాహన లేదంటే అతిశయోక్తి కాదు. తెదేపా, జనసేన, భాజపా పొత్తులో భాగంగా ఏరి కోరి భారతీయ జనతా పార్టీ అరకు స్థానాన్ని ఎంచుకుంది. దీని పరిధిలో అరకు అసెంబ్లీ బిజెపి, పాలకొండ స్థానం నుండి జనసేనలు వారి వారి గుర్తులతో పోటీ చేస్తుండగా మిగిలిన పాడేరు, రంపచోడవరం, సాలూరు, పార్వతీపురం, కురుపాం నియోజకవర్గాల నుండి తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు పోటీలో ఉన్నారు. దీనితో అరకులో కమలం గుర్తు ఉండగా పాలకొండ అసెంబ్లీ బ్యాలెట్ లో గ్లాసు గుర్తు ఎంపీ బ్యాలెట్ లో కమలం గుర్తు ఉండనున్నాయి. మిగిలిన ఐదు చోట్ల సైకిల్ గుర్తుతో పాటు కమలం గుర్తు ఉండనుంది. అధికార వైకాపా తరపున అన్నిచోట్ల కన్ఫ్యూజన్ లేకుండా ఒకే గుర్తు ఉండడంతో ప్రచారంతో పాటు పోలింగ్ కూడా ఆ పార్టీకి కలిసి వచ్చే అంశంగా ఉంది. బ్యాలెట్ తిక మక గుర్తులతో ఓటర్లు ఉమ్మడి పార్టీ అభ్యర్థి పై మమకారం అభిమానం ఉన్నప్పటికీ పోలింగ్ సమయంలో ఎలా రియాక్ట్ అవుతారు అన్న ఆందోళన కూటమి వర్గాలలో లేకపోలేదు. నెలరోజుల నిడివిలో కూటమి పార్టీలు ముందుగా పోటీలో ఉన్న కమలం గుర్తు ప్రజల్లోకి బలంగా చొచ్చుకు పోయే లా పూర్తిస్థాయిలో అవగాహన ప్రచారం కల్పించాల్సి ఉందని పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతుంది. అలాగే నియోజకవర్గాల్లో స్థానిక నాయకులు పార్టీ ప్రచారంలో ఎక్కడో అడపా దడప తప్పితే కమలం గుర్తు జండాలు గాని గుర్తుపై ప్రచారం గానీ జరగడం లేదన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.

ఇప్పటికైనా భాజపా నాయకత్వం చొరవ తీసుకుని ఏడు నియోజకవర్గాల్లో స్థానిక నాయకత్వంతో పాటు కమలం గుర్తు ప్రచారంపై దృష్టి సారించాలని లేనిపక్షంలో అవకాశం ఉండి నష్టపోయే పరిస్థితి లేకపోలేదని రాజకీయ మేధావులు విశ్లేషిస్తున్నారు. కమలం గుర్తుపై విస్తృత ప్రచారం జరగాలి... ద్వారపు రెడ్డి శ్రీనివాసరావు (భాజపా మన్యం జిల్లా అధ్యక్షులు) అరకు పార్లమెంట్ పరిధిలో దాదాపు 45 శాతం నిరక్షరాస్యత ఉందని మైదాన ప్రాంతంలో కమలం గుర్తుపై కన్ఫ్యూజన్ లేకపోయినప్పటికీ మారుమూల గిరిజన గ్రామాలలో కమలం గుర్తుపై విస్తృతంగా ప్రచారం చేపట్టాల్సి ఉంది. ఎంపీ అభ్యర్థిని కొత్తపల్లి గీత, ఇతర పార్టీ నాయకులతో చర్చించి కమలం గుర్తు ప్రచారం ఓటర్లలో అవగాహన కోసం ప్రత్యేక కార్యాచరణ చేపట్టనున్నట్లు తెలిపారు. మరింత ముఖ్యంగా మన్యం జిల్లా పరిధిలోని నియోజకవర్గాల్లో స్థానిక ప్రచారంతో పాటు ఎంపీ అభ్యర్థి గుర్తు కమలం జన బాహుళ్యానికి వెళ్లేలా కూటమి అభ్యర్థులు, పార్టీ నాయకత్వాలతో సమన్వయం చేసుకొని ముందుకు పోతామన్నారు. రానున్న ఎన్నికల్లో అరకు ఎంపీగా భాజపా అభ్యర్థి గెలుపు కోసం జిల్లా పార్టీ అధ్యక్షునిగా అన్ని కార్యక్రమాలు అధిష్టానం దిశా నిర్దేశం మేరకు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.

# పొత్తు పొడవాలి..కూటమి గెలవాలి!

మొదటిపేజీ తరువాయి

చేశారు. రాష్ట్ర ప్రజలు తమ పిల్లలు భవిష్యత్ కోసం ఆలోచించి రానున్న ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు ఓటు వేయాలి అని టీడీపీ విశాఖ జిల్లా అధ్యక్షులు గండి బాబ్జి మాట్లాడుతూ మూడు పార్టీల తో ఉమ్మడి సమావేశం నిర్వహించాం ఈ సమావేశం లో ఎన్నికలకు సంబంధించి ఐదు అంశాలు పై చర్చించడం జరిగింది జగన్ అన్యాయంగా, అక్రమంగా దోచుకున్న డబ్బు తో రానున్న ఎన్నికల్లో గెలవాలని చూస్తున్నారు అని చెప్పారు కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న పథకాలను తామే ఇస్తున్నామని జగన్ అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారు అని ఎద్దేవా చేశారు జగన్ చేసిన 12 లక్షల కోట్ల అప్పులు చేసి 2 లక్షల కోట్లు మాత్రమే ప్రజలకు పంచారు అని తెలిపారు. పేదవారికి అన్నం పెట్టిన అన్న కేంటీన్ ను జగన్ మూసేసారు. మధ్య నిషేధం అని చెప్పి రాష్ట్రంలో మద్యాన్ని ఏరులై పారించారు రాష్ట్ర ప్రజలు ఓటు వేసే ముందు ఆలోచించాలి అని కోరారు విశాఖ ను మత్తు పదార్థాల అడ్డాగా మార్చేశారు అని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ జిల్లా అధ్యక్షులు రవీంద్ర 2024 ఎన్నికల్లో అద్భుతమైన విజయం సాధిస్తాం అని అన్నారు జగన్ విశాఖ లో ప్రభుత్వ ఆస్తులను తాకట్టు పెట్టారు మద్యం విక్రయాలు చూపించి జగన్ అప్పు తెచ్చారు అని అన్నారు జనసేన నాయకులు బొలిశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ అరాచక పాలన నుంచి రాష్ట్రాన్ని కాపాడాలని మూడు పార్టీలు కలిసి ముందుకు వెళ్తున్నాయి విశాఖ పార్లమెంట్ కూటమి ఎంపీ అబ్యర్థి శ్రీభారత్ అత్యధిక మెజారీతి తో గెలుస్తారు ప్రతి సంవత్సరం ఏప్రిల్ నెలలో 4వ తేదీన పెన్షన్ ఇచ్చారు పెన్షన్ విషయం లో వైసీపీ నాటకాలు ఆడుతుంది అని అన్నారు కార్యక్రమంలొ తూర్పు నియోజకవర్గం అభ్యర్థి వెలగపూడి రామకృష్ణ బాబు గాజువాక నియోజకవర్గం అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు ఉత్తర నియోజకవర్గం అభ్యర్థి విష్ణుకుమార్ రాజు పశ్చిమ నియోజకవర్గం అభ్యర్థి గణబాబు ఎస్ కోట నియోజకవర్గం అభ్యర్థి కోళ్ల లలిత కుమారి జనసేన నాయకులు బొలిశెట్టి సత్య శివప్రసాద్ రెడ్డి ఉషా కిరణ్ బిజెపి నాయకులు మేడపాటి రవీంద్ర విజయానంద రెడ్డి తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా సంఘీభావం తెలిపారు.

# రాజన్న చొరవతో విద్యారంగం దరహాసం

**మొదటిపేజీ తరువాయి**

ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి వసతి గృహాలలో అరకొర వసతులు నడుమ చాలీచాలని సౌకర్యాలనుండి కాలం వెళ్ళదీసి చదువును అతి కష్టం మీద కొనసాగించిన అనుభవంతో ఆ పరిస్థితి భావితరాల గిరిజన సంతతికి రాకూడదన్న ఆలోచనతో ముందుకుపోయిన మనస్తత్వం ఎమ్మెల్యే రాజన్న దొరది. ఏ కుటుంబంలోనైనా విద్యాధికులు తయారు అయితే ఆ ఇంటి తో పాటు గ్రామాలు అభివృద్ధి పదాన పోయి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కల్పిస్తున్న అవకాశాలను అందిపుచ్చుకుని ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా ముందడుగు వేయగలుగుతారన్న నమ్మకంతో పునాది బలంగా ఉంటే భవనాలు సుస్థిరంగా ఉంటాయన్న కాన్సెప్ట్ నుండి విద్యారంగా అభివృద్ధికి తన హయాంలో పెద్ద పేట వేస్తున్నట్లు పలు సందర్భాల్లో ఎమ్మెల్యే వ్యక్తం చేయడం తన చిత్తశుద్ధికి ఒక ఉదాహరణ. ఎమ్మెల్యేగా, గిరిజన సంక్షేమ శాఖ మంత్రిగా, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన క్రమంలో నియోజకవర్గ పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం నాడు నేడు కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి అమల్లోకి తీసుకువచ్చిన విద్యారంగంలో విప్లవాత్మక మార్పులను శతశాతం నియోజకవర్గంలో అమల్లోకి తీసుకువచ్చి గిరిజన విద్య పట్ల తన చిత్తశుద్ధిని చాటుకున్న సందర్భాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. పాఠశాలల అభివృద్ధి, అదనపు తరగతి గదుల నిర్మాణము, వసతి గృహాల్లో రన్నింగ్ వాటర్ సిస్టం, త్రాగేందుకు శుద్ధ జల వాటర్ ప్లాంట్ లు, నిత్యం విద్యుత్ సరఫరాకు పాఠశాలల్లో కొన్నిచోట్ల సోలార్ల సిస్టం, కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తరగతి గదుల మౌలిక వసతులు కుర్చీలు టేబుల్తోపాటు గ్రీన్ బోర్డులు ఏర్పాటు, మరింత ముఖ్యంగా మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని మేలవింపు చేసుకుని డిజిటల్ తరగతుల అందుబాటు ఇలా చెప్పుకుంటూ పోతే ఆంగ్ల మాధ్యమం నుండి విద్యా మనోవికాసం వరకు ఎన్నో విప్లవాత్మకమైన సంస్కరణను విద్యారంగంలో చేపట్టిన ఘనత ఒక గిరిజన ఎమ్మెల్యేగా రాజన్న దొర తన అమ్ములు ప్రజలు మోటగట్టుకున్నారని తెలిసిన వారందరూ సరదాగా చెప్పుకుంటుంటారు. అందులో భాగంగానే పాచిపెంట మండలం పరిధిలోని సరాయివలస బాలిక ఉన్నత పాఠశాల, పాచిపెంట మినీ గురుకులం, పాంచాలి గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో అదనపు తరగతి గదులు, మక్కువ మండలం పరిధిలోని కేజీబీవీ పాఠశాల మునక్కాయ వలస లో నిర్మాణం, ఎర్ర సామంతవలసలో అదనపు తరగతి గదుల నిర్మాణం, పురోహితుని వలసలు ఆశ్రమ పాఠశాల భవనాల ఉన్నతి, సాలూరు మండలంలోని కొత్తవలస బాలిక ఉన్నత పాఠశాల, అంటి వలస బాలుర ఆశ్రమ పాఠశాల మామిడిపల్లి, బోరు బందా బాగువలసల పాఠశాలల నిర్మాణం, వీకోనవలసలోని బాలుర బాలికల గిరిజన జూనియర్ కళాశాలల నిర్మాణం నిదర్శనంగా నిలబడతాయి. మరింత ముఖ్యంగా సాలూరు పట్టణంలో డబ్బి వీధి, గాడి వీధి, చింతల వీధి ప్రాంతాలలో ఉన్న మున్సిపల్ ఉన్నత పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణం చేపట్టి విద్యారంగా అభివృద్ధికి తన వంతు కృషిచేసి చిత్తశుద్ధిని చాటుకున్నారు. నేడు ఆయా గిరిజన ఆశ్రమ పాఠశాలలో వేలాదిమంది గిరిజన విద్యార్థినీ విద్యార్థులు ఆంగ్ల మాధ్యమాన్ని అందిపుచ్చుకొని కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తర్ఫీదు పొందుతూ పోటీ పరీక్షలలో నిలబడి తమ సత్తా చాటుకుంటూ భవిష్యత్తును తీర్చిదిద్దుకుంటున్నారు. ఎంతోమంది విద్యా కుసుమాలు ఐఐటి అడ్వాన్స్ నీట్ ఎంసెట్ తదితర పోటీ పరీక్షలలో తమ ప్రతిభాపాటవాలను ఘనపరిచి ఉత్తమ ర్యాంకులను సాధించి నేటి ఇంజనీర్లుగా డాక్టర్లుగా భవిష్యత్తును తీర్చిదిద్దుకునే క్రమంలో ఆయా గ్రామాలు విద్యార్థుల కుటుంబాలు సమున్నత వికాసం చెంది సమాజంలో ఛాలెంజ్గా నిలబడుతున్నారంటే అందుకు మూలంగా ఉన్న పాఠశాల విద్య ప్రధాన కారణమని వేరే చెప్పనక్కర్లేదు. ఎమ్మెల్యే దూల దృష్టితో సాలూరు నియోజకవర్గంలో పలు కుటుంబాలు సుస్థిర అభివృద్ధిని చాటుకోవడమే కాకుండా సమీప సమాజానికి స్ఫూర్తిగా నిలుస్తున్నాయని గిరిజన నాయకులు సంఘాలు ప్రస్తుతించడం గమనార్హం. ఏది ఏమైనా ఎమ్మెల్యే రాజన్న దొర దూరదృష్టి విద్యారంగ అభివృద్ధి పట్ల స్పష్టమైన సంకేతాలను నిలిపిందనలో సందేహం లేదు.

## బాబూ జగ్జీవన్ రామ్‌కు ఘన నివాళి



**విజయనగరం బ్యూరో, ఏప్రిల్ 5, మేజర్‌న్యూస్:** మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్‌కు ఘనంగా నివాళులర్పించారు. ఆయన 117వ జన్మదినం సంధ్బంగా, జిల్లా సాంఘిక సంక్షేమశాఖ ఆద్వర్యంలో కలెక్టరేట్ ఆడిటోరియంలో శుక్రవారం జయంతోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్, డిఆర్ఓ ఎస్డి అనిత, ఇతర అధికారులు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంక్షేమ వసతి గృహ విద్యార్థులు మాట్లాడుతూ, జగ్జీవన్ జాతికి చేసిన సేవలను శ్లాఘించి, జీవిత విశేషాలను వివరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి ఎ.కల్యాణచక్రవర్తి, మెప్మా పిడి సుధాకరరావు, జెడ్పి సిఇఓ శ్రీధర్‌రాజా, ఎస్సి కార్పొరేషన్ ఇడి సుధారాణి, సాంఘిక సంక్షేమశాఖ డిడి రామానందం, సంక్షేమాధికారులు, వివిధ శాఖల ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్యామలమ్మ వారిని దర్శించుకున్న కొండపల్లి శ్రీనివాస్



**దత్తి రాజేరు, ఏప్రిల్ 5, మేజర్‌న్యూస్:** దత్తిరాజేరు మండలం గదబవలస గ్రామ దేవత శ్యామలమ్మ వారి పండగకు వెళ్లి ఆశీర్వాదం తీసుకున్న నియోజకవర్గం ఉమ్మడి అభ్యర్థి శ్రీ కొండపల్లి శ్రీనివాస్ మరియు మండల నాయుకులు పాల్గొన్నారు.

# శత శాతం పోలింగ్‌కు సహకారం అందించండి

## ఎన్నికల అధికారి అభిషేక్

**అరకులోయ, ఏప్రిల్ 5, మేజర్‌న్యూస్:** వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో శతశాతం పోలింగ్ జరిగే విధంగా రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు సహకారం అందించాలని అరకులోయ అసెంబ్లీ నియోజకవర్గం ఎన్నికల అధికారి, పాడేరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్ అన్నారు. స్థానిక మండల రెవెన్యూ కార్యాలయంలో రాజకీయ పార్టీల నాయకులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. నామినేషన్ల ప్రక్రియలో అభ్యర్థులు అనుసరించాల్సిన విధివిధానాలపై రాజకీయ పార్టీల నాయకులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి అభిషేక్ మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో సాధారణ ఎన్నికలు విజయవంతంగా నిర్వహించడానికి ఎన్నికల సిబ్బందికి అభ్యర్థులతో పాటు రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలందరూ సహకరించాలన్నారు. ఎన్నికల సిబ్బందికి, ఓటర్లకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్టు ఆయన చెప్పారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని పక్కాగా అమలు చేస్తామని, నియమ నిబంధనల ఉల్లంఘనకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి వెనుకాడబోమని ఆయన హెచ్చరించారు. సార్వత్రిక ఎన్నికలు ముగిసే వరకు ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధనలకు లోబడి ఉండాలన్నారు. ఎన్నికల ప్రక్రియలో నామినేషన్ల పత్రాల సమర్పణ అత్యంత కీలకమని, ఈ పత్రాలను దాఖలు చేయడంలో అభ్యర్థులు పూర్తిగా అవగాహన కలిగి ఉండాలని ఆయన తెలిపారు. ఫారం1 లో నామినేషన్ల స్వీకరణ పై త్వరలో ప్రకటన



చేస్తామన్నారు. ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం3 గంటల వరకు అభ్యర్థుల నుంచి నామినేషన్లు స్వీకరిస్తామని ఆయన తెలిపారు. నామినేషన్లు దాఖలు చేసే సమయంలో అభ్యర్థులతో పాటు మరో నలుగురు వ్యక్తులు రిటర్నింగ్ అధికారి కార్యాలయాన్ని సందర్శించే అవకాశాన్ని కల్పిస్తున్నట్టు ఆయన చెప్పారు. ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులు సభలు, సమావేశాలు, ర్యాలీలు నిర్వహించే ముందు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని, అభ్యర్థులు అనుమతుల కోసం దరఖాస్తులు చేసుకుంటే 48 గంటలలోపు అనుమతులు మంజూరు చేస్తామని ఆయన స్పష్టం చేశారు. రాజకీయ నాయకుల వద్ద పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు వెంటనే తమ సొంత శాఖలకు విచ్చేసి విధుల్లో చేరాలని ఆయన సూచించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున డిప్యూటేషన్లు రద్దు అయ్యాయని వి.అభిషేక్ తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక తహసీల్దార్ కె.సుధాకర్, నోడల్ అధికారిణి సువర్ణ ఫణి, మండల స్థాయి ఎన్నికల అధికారి సోమేశ్వర రావు, కాంగ్రెస్, తెలుగుదేశం, జనసేన, బిజెపి, సిపిఎం, సిపిఐ తదితర రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# సుత్తితో లాకర్ లేపేస్తాడు!

### మద్యం దుకాణంలో చోరీ చేసిన వ్యక్తి అరెస్టు

### రూ.2.85లక్షల నగదు, రూ.38వేల విలువైన మొబ్కెల్ స్వాధీనం

విశాఖపట్నం, ఏప్రిల్ 5: ప్రభుత్వ మద్యం దుకాణంలోకి చొరబడి నగదు చోరీ చేసిన వ్యక్తిని గాజువాక నేర విభాగ పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. వివరాలిలా ఉన్నాయి. గత నెల 18న శ్రీనగర్ రైల్వే గేట్ సమీపంలో ఉన్న మద్యం దుకాణంలో చోరీ జరిగినట్టు సూపర్ వైజర్ ఎస్. గణేష్ పోలీసులకు ఫిర్యాదిచ్చాడు. గుర్తు తెలియని వ్యక్తులు దుకాణం రూఫ్, సీలింగ్‌ను విరగ్గొట్టి, కొంతభాగాన్ని తొలగించి షాపులోకి దూరి సుత్తితో లాకర్‌ను బద్దలుగొట్టాడని ఫిర్యాదిచ్చాడు. లాకర్‌లో



ఉన్న నగదు రూ.5.50లక్షలు తీసుకుపోయినట్టు పేర్కొనడంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు రంగంలోకి దిగి పాత నేరస్తుల్ని జల్లెడ పట్టారు. నగర పోలీస్ కమిషనర్ రవిశంకర్, క్రైం డీసీపీ పి.వెంకటరత్నం, జోన్%--%2క్రైం ఏసీపీ సీహెచ్ శ్యామలరావు ఆదేశాలతో సీఐ కె.శ్రీనివాసరావు, సిబ్బంది రెండు బృందాలుగా ఏర్పడి వివరాలు సేకరించగలిగారు. గతంలో ఇలాంటి నేరాలెవరైనా చేశారా అన్న కోణంలో దర్యాప్తు ముమ్మరం చేశారు. ఈ క్రమంలో అనకాపల్లి జిల్లాకు పరవాడ మండలం, మంత్రిపాలెంనకు చెందిన మిత్తిరెడ్డి శ్రీను అలియాస్ దుబాయ్ శ్రీనే ఈ నేరానికి పాల్పడినట్టు ప్రాథమికంగా గుర్తించి తమద్కెన శ్కెలిలో విచారించారు.

చెడు వ్యసనాలకు బానిసై

శ్రీను చెడువ్యసనాలకు బానిసై గతంలోనూ పలు నేరాలకు పాల్పడి జ్కెలుకు కూడా వెళ్లొచ్చి జల్సాగా తిరుగుతున్నట్టు పోలీసులు తేల్చారు. ఈ క్రమంలో శ్రీనును వలపన్ని పట్టుకుని అరెస్టు చేశారు. ఈ సందర్భంగా నిందితుడి వద్ద నుంచి రూ.2.85లక్షల నగదుతో పాటు రూ.38వేల విలువైన మొబ్కెల్ (మొత్తం రూ.3.23లక్షలు) స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. గతంలోనూ నలుగురు వ్యక్తులతో కలిసి జాతీయ రహదారి పక్కన ఉన్న తుక్కు దుకాణంలో గతేడాది సెప్టెంబర్‌లో కాపర్ చోరీ చేసిన కేసులో దువ్వాడ పోలీసులు అరెస్టు చేశారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా గాజువాక క్రైం సీఐ కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ దుకాణదారులు రాత్రి వేళల్లో షాప్ మూసేసి ఇంటికి వెళ్లేటప్పుడు జాగ్రత్తలు పాటించాలన్నారు. మెయిన్ డోర్‌కు సెంట్రల్ లాక్ వేయాలని, ఇనుప ఊచల తలుపులకు కూడా లాక్ చేయాలన్నారు. సీసీ కెమెరాలు అమర్చడం వల్ల నేరస్తుల్ని సులభంగా గుర్తించొచ్చని సూచించారు.

## హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో కుంకుమార్చనలు

**- గులిపల్లి సూర్యకుమారి ఆధ్వర్యంలో కుంకుమార్చనలు కార్యక్రమం**

**- పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తులు**



**గరుగుబిల్లి, ఏప్రిల్ 5, మేజర్‌న్యూస్:** మండలంలోని కొంకడివరం పంచా యతీ పరిధిలోని సీతారాంపురం గ్రామంలో శుక్రవారం రాత్రి కుంకుమార్చనలు కార్యక్రమమును ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భముగా కుంకుమార్చన కార్యక్రమమును ,తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్తు విజయనగరం జిల్లా శాఖ , మరియు గులిపల్లి సూర్య కుమారి ఆధ్వర్యంలో నిర్వహిం చారు. కుంకుమార్చనలు కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్తు విజయనగరం జిల్లా కన్వీనర్ జె శ్యామసుందరం, గులిపల్లి చినతిరుపతిరావు, శ్రీ సీతారామ భజనసేవా మండలి సభ్యులు బడే సుధారాణి, బడే త్రినాధరావు, బలగ లక్ష్మి, మానస, పకీరునాయుడు, తదితరులు పాల్గొన్నారు.

17 సూర్య
శ్రీకాకుళం

# ప్రశాంత ఎన్నికల నిర్వహణే లక్ష్యంగా పనిచేయండి

## - ఓటరు స్వేచ్ఛగా ఓటు వినియోగించేలా పోలింగ్ కేంద్రాలుండాలి
## - జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జిలానీ సమూన్



శ్రీకాకుళం (గార), ఏప్రిల్ 5, మేజర్‌న్యూస్: త్వరలో జరగనున్న పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలు స్వేచ్ఛగా శాంతి యుతంగా, హింసా రహితంగా నిర్వహించడమే లక్ష్యంగా పని చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా. మనజీర్ జిలానీ సమూన్ అన్నారు. శుక్రవారం ఆయన గార మండలంలో పర్యటించారు. తహసీల్దార్ కార్యాలయాల్లో ఎన్నికల ఏర్పాట్లపై ఆరా తీశారు, అనంతరం ఎఫ్ఎస్టి బృందాల పనితీరును పరిశీలించి అనంతరం సంబంధిత అధికారులకు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రచార కార్యకలాపాలకు ముందస్తు అనుమతులు తప్పనిసరి అన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం దిశానిర్దేశాల్లో ఎటువంటి తేడా వచ్చినా అందుకు సంబంధిత అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ప్రచార కార్యకలాపాలకు ముందస్తు అనుమతులు తప్పనిసరి అన్నారు. అలాగే ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు పటిష్టంగా పనిచేసే విధంగా ముందుగానే తగు ఏర్పాట్లు చేసుకోవాలని, పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఉండాలని సూచించారు. ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు, ప్రజలు స్వేచ్ఛగా, నిర్భయంగా తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఓటరు నిర్భయంగా స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించేలా పోలింగ్ కేంద్రాలుండాలని హితావు పలికారు. పర్యటనలో గార మండలాల తహసిల్దార్ శ్రీను, ఆర్ఐ అనిల్ కుమార్, సిఐ యల్ ఎస్ నాయుడు, ఎస్ఐ కృష్ణప్రసాద్, కార్యాలయ సిబ్బంది కలెక్టర్ పర్యటనకు హాజరయ్యారు.

# సూపర్ సిక్స్ పథకాలతోనే రాష్ట్ర అభివృద్ధి

## కూటమి ఉమ్మడి అభ్యర్థి బగ్గు రమణమూర్తి



నరసన్నపేట, ఏప్రిల్ 5, మేజర్‌న్యూస్: నరసన్నపేట మండలం, దూకలపాడు పంచాయితీ తంద్యాలవానిపేట, దూకలపాడు గ్రామంలో ఎన్ని కల ప్రచారాన్ని నిర్వహించిన బిజెపి, జనసేన,టిడిపి ఉమ్మడి అభ్యర్థి బగ్గు రమణమూర్తి. ఇంటింట ప్రచారంలో భాగంగా సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ : మహాశక్తి పథకంలో భాగంగా తల్లికి వందనం పేరుతో ప్రతి చదువుతున్న బిడ్డకు 15 వేల రూపాయలు, ఆడబిడ్డ నిధి నుంచి 18 ఏళ్ల నిండిన ప్రతి స్త్రీకి 15,000 రూపాయలు, దీపం పేరుతో ప్రతి ఇంటికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణము, యువగళం పథకం ద్వారా 20 లక్షలయువతకు ఉపాధి, నిరుద్యోగులకు 3,000 రూపాయలు నిరుద్యోగ భృతి, అన్నదాత పథకము ద్వారా ప్రతి రైతుకు 20వేల రూపాయలు ఆర్థిక సహాయం, ఇంటింటికి నీరుపథకం ద్వారా సురక్షిత త్రాగునీటిని ప్రతి ఇంటికి అందించే కార్యక్రమం, బీసీలకు రక్షణ చట్టం ద్వారా అన్ని విధాల వారికి అండగా ఉండే విధంగాపాలన, పూర్ టూ రిచ్ ద్వారా పేదలను సంపన్నులు చేసే కార్యాచరణ, ఐదేళ్లలో కనీసం రెట్టింపు ఆదాయం. అందించేందుకు చంద్రబాబు మేనిఫెస్టో అమలు చేసి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కృషి చేస్తారని ప్రతి ఒక్కరూ సైకిల్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మీకు అండగా ఉండేందుకు అందుబాటులో ఉండే రమణ మూర్తి ఎల్లప్పుడూ ప్రజల మనిషి అని మీ సహకారం అందించండి అని విజ్ఞప్తి చేస్తూ రమణమూర్తి తనయుడు బగ్గు సునీల్ఇంటింట ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో జనసేన బిజెపి టిడిపి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# ఓటు హక్కుపై 14న అవగాహన ర్యాలీ

## - ఈ బృహత్తర కార్యక్రమంలో అందరూ భాగసామ్యులు కావాలి
## - స్వచ్ఛంద సేవకులు పిలుపు



శ్రీకాకుళం, ఏప్రిల్ 5, మేజర్‌న్యూస్: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఓటు హక్కు ఉన్నవారంతా నిర్భయంగా, నిజాయితీగా, స్వేచ్ఛగా ఓటింగ్‌లో పాల్గొనాలని శ్రీకాకుళం జిల్లా నలుమూలలో ఉన్న స్వచ్ఛంద సేవా సంస్థలు గురువారం రాత్రి కలెక్టరేట్ ఆవరణలో సమావేశమై పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ నడక సంఘం మాజీ గవర్నర్ జి.ఇందిరా ప్రసాద్ మాట్లాడుతూ జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్ సూచనల సలహా మేరకు ఏప్రిల్ 14 వ తేదీన జిల్లాలో ఉండే అన్ని స్వచ్ఛంద సేవా సంస్థలతో ఓటు హక్కుపై అవగాహన కార్యక్రమం ఉంటుందని, నగర ప్రజలంతా ఈ అవగాహనా కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చెయ్యాలన్నారు. పట్టణంలోని స్థానిక ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలనుండి అవగాహన కార్యక్రమం ప్రారంభమౌతుందని, కళాశాల నుంచి డే అండ్ నైట్ మీదుగా ఏడు రోడ్ల కూడాలివరకు ర్యాలీతో వెళ్లి, మానవహారంతో అవగాహన సభన్ను ముగిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఆర్డీఓ, నగర పాలక సంస్థ కమీషనర్, యువజన సర్వీసుల శాఖ, క్రీడాభివృద్ధి శాఖ లతోపాటు వివిధ స్వచ్ఛంద సంస్థలు పాల్గొంటాయాని తెలిపారు. అంతర్జాతీయ నడక సంఘం డిప్యూటి గవర్నర్ ఎస్.జోగినాయుడు మాట్లాడుతూ రాజకీయ పార్టీల ప్రలోభాలకు ఆశపడకుండా, మంచి పరిపాలకుడిని ఎన్నుకొనే విధంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఓటు హక్కుపై సరైన అవగాహన లేకపోవటంతో పట్టణ ప్రాంతాల్లో చాలా మంది తమ ఓటు హక్కుని వినియోగించుకోవటం లేదని, ఓటు హక్కుపై అవగాహన చాలా అవసరమని, ఈ నెల పదనాలుగో తారీఖున జరగబోయే అవగాహనలో అందరూ పాలుపంచుకోవాలన్నారు. ఇండియన్ ఆర్మీ కాలింగ్ డైరెక్టర్ బి.వి. రమణ మాట్లాడుతూ మన ఓటు హక్కుతో మంచి నాయకుణ్ణి ఎంచుకొనే అవకాశం ఉంటుందని, ఈ అవగాహన కార్యక్రమంలో అందరూ తప్పకుండా పాల్గొని విజయవంతం చెయ్యాలన్నారు. గజెల్స్ కళాకారులు డాక్టర్ మంతెన వాసుదేవాచారి మాట్లాడుతూ... శ్రీకాకుళం నగర వాసులకు ఓటు హక్కు విలువను తెలియ జేస్తూ చేస్తున్న ఈ అవగాహన ర్యాలీ లో పెద్దయె త్తున కళా రూపాలు ఏర్పాటు చేశామని.. వినూత్న రీతిలో సాగుతున్న ఈ ర్యాలీ లో అందరూ భాగస్వామ్యులు కావాలని పిలుపు నిచ్చారు... శ్రీకాకు ళంలో ఉన్న స్వచ్ఛంద సేవా సంస్థలు అన్నీ కలిసి ఐక్యంగా చేపడుతున్న ఈ పవిత్ర కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కృషి చేయాలని ఈ సందర్భంగా స్వచ్ఛంద సేవకుల సమాఖ్య ప్రతినిధులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘ సేవకులు ఉర్లం. శివతేజ, ఇండియన్ ఆర్మీ కాలింగ్ పరిపాలన అధికారి చందు శ్రీకాంత్, జిల్ ఫౌండేషన్ ప్రతినిధి జాడ సాయి, సిక్కోలు స్వచ్ఛంద సేవా సమితి యాదవ్, స్టార్ వాకర్ స్ క్లబ్ ప్రతినిధులు బి. దేవీ ప్రసాద్ స్టార్ వనితా నడక సంఘం అధ్యక్షురాలు జి. లక్ష్మీ, ఎమర్జెన్సీ బ్లడ్ సర్వీస్ నంది ఉమా శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నత ఆశయంతో విద్యార్జన చేయండి

## డాక్టర్ గొలివి మోహన్




నరసన్నపేట పట్టణంలోని శ్రీ జ్ఞాన జ్యోతి ఇంగ్లీష్ మీడియం పాఠశాల 26వ వార్షికోత్సవాన్ని పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ వైద్యులు గొలివి మోహన్ హాజరై విద్యార్థులు ఉద్దేశించి ప్రసంగించారు. విద్యార్థిని విద్యార్థులు ఉన్నత ఆశయాలతో విద్యను ఆర్జించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, జీవితంలో ప్రతి ఒక్కరూ సాధించాలనే తపనతో కృషిచేసి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. శ్రీ జ్ఞాన జ్యోతి పాఠశాలలో 10వ తరగతి పూర్తిచేసుకున్న విద్యార్థినీ విద్యార్థులు ఉన్నత చదువులకు వెళ్లే కళాశాలలో ఉత్తమ విద్యార్థులుగా గుర్తింపు తీసుకురా వాలని, చదువుకున్న పాఠశాలకు, తల్లిదండ్రులకు గుర్తింపు కలిగే విధంగా చదువులలో రాణించాలని ఉన్నత ఆశయాలతో అభివృద్ధిలోకి రావాలని పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు బోర రామారావు ,వెలమల భాస్కరరావు, తర్ర సత్యన్నారాయణ ,పాగోటి.లక్ష్మీ విద్యార్థులకు ఉద్బోధ చేశారు. ఆరువ తరగతి నుండి పదవ తరగతి వరకు విద్యార్థు లు పాల్గొన్న ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలుపలువురిని ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో శ్రీ జ్ఞాన జ్యోతి పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థుల తల్లి దండ్రులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# వైసీపీ నుండి టిడిపిలోకి కొనసాగుతున్న చేరికలు



పలాస, ఏప్రిల్ 5, మేజర్‌న్యూస్: పలాస నియోజకవర్గం మందస మండలం కొండలోగాం పంచాయితీ చాపరాయి, రామరాయి, గడ్డవీధి, కొండలోగామ్ గ్రామాలకి చెందిన వైసీపీ నాయకులు, కార్యకర్తలు సుమారు 50 కుటుంబాలు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు పలాస నియోజకవర్గ ఎన్ డి ఏ కూటమి అభ్యర్థి శ్రీమతి గౌతు శిరీష సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పలువురు గిరిజన నాయకులు మాట్లాడుతూ గత ఐదేళ్లు గా వైసీపీ ప్రభుత్వం కనీసం త్రాగునీరు కూడా ఇవ్వలేదని, రోడ్లు అధ్వాన్నంగా తయారయ్యాయి అని,సబ్ ప్లాన్ నిధులు మాకు లేకుండా చేశారని, గిరిజనులకు అందాల్సిన సంక్షేమ పథకాలను రద్దు చేశారని ఆరోపించారు. గౌతు శిరీష మాట్లాడుతూ వైసీపీ నేతలకు అధికార వ్యామోహం తప్ప అభివృద్ధి పట్టదని ఆరోపించారు ప్రతీ ఒక్క కార్యకర్తకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. పార్టీకి మరింత బలం చేకురిందని అన్నారు. రాబోయే తెలుగుదేశం ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమంతో ముందుకు వెళ్తామని,గిరిజనులకు అన్ని విధాలుగా ఆదుకుంటామని తెలిపారు. తెలుగుదేశం పార్టీలో చేరిన వారి పేర్లు సవర జోర,మోహనరావు, జోగారావు, కృష్ణ, సుందరరావు, సోమయ్య, నాగేశ్వరరావు, ఆదినారాయణ, ధర్మారావు, ఉమాపతి, చంద్రయ్య, జయరాజు,శ్రీధర్, రామారావు, మాధవరావు, కుర్మారావు,బలరాం, శంకర్, దామోదర్, ధర్మరాజు, సోమేష్ కుమార్, నర్సింగ్, లక్ష్మీ నారాయణ, వెంకట్, మోహనరావు తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మందస మండల పార్టీ అధ్యక్షుడు భావన దుర్యోధన, రట్టి లింగరాజు,తమిరి భాస్కరరావు, లబ్బ రుద్రయ్య ,దేబాసిస్ పండా,హరికృష్ణ, సవర లఖియా, సవర రామకృష్ణ, సవర బాలక్రిష్ణ, పాల్గుణ రావు,నాగేంద్ర, త్రినాద్ తదితరులు పాల్గొన్నారు.

## గిరి శిఖర పంచాయతీల పరిధిలో ఉన్న వృద్ధులు

# వికలాంగులకు పెన్షన్లు అందజేయండి రాజన్న



**సాలూరు, ఏప్రిల్ 5, మేజర్‌న్యూస్:** సాలూరు మండలంలో గిరి శిఖర పంచాయతీలకు చెందిన గిరిజన పెన్షన్ దారులు వృద్ధులు వికలాంగులు వితంతువులు అందవలసిన పెన్షన్లు త్వరగా అధికారులు పంపిణీ చేయాలని వైఎస్ఆర్సిపి అభ్యర్థి రాజన్న దొర తెలిపారు శుక్రవారం ఉదయం తన నివాస గృహములో విలేకరులతో మాట్లాడుతూ సాలూరు మండలం ఎగువ గంజాయి భద్ర ఎగువ సెంబి దిగువ శంబి ధూళి భద్ర పగులు చెన్నూరు పొట్టు చెన్నూరు సొర సిరివర కొదమ ఎం చింతలవలస డొన్స్ రాయి సంపెంగపాడు కొండలపై ఉన్న గిరిశిఖర గిరిజనులకు ఉద్యోగులు ఇంటి వద్దకు వెళ్లి పెన్షన్లు త్వరగా పంపిణీ చేయాలని అన్నారు పాచిపెంట మండలం శిఖర గ్రామాలు సతాబి తంగలాం ఎన్వైపాడు కొండ మూసూరు కొండలపై ఉన్న గిరిజన గ్రామాలకు పెన్షన్లు పంపిణీ చేయాలని రాజన్న తెలిపారు అధికారులు స్పందించి వేగంగా పంపిణీ కార్యక్రమం చేయాలని అధికారులను కోరారు

# టిడిపి అభ్యర్థి విజయచంద్రకు వెంకంపేట సాధర స్వాగతం

**- రాష్ట్ర అభివృద్ధికి చేయి చేయి కలుపుదాం**
**- కూటమి పార్టీని గెలిపించుకుందాం**
**- బోనెల విజయ్ చంద్ర పిలుపు**



**పార్వతీపురం రూరల్, ఏప్రిల్ 5, మేజర్‌న్యూస్:** రానున్న ఎన్నికల నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ జనసేన భాజపాల కూటమి పార్వతీపురం మండలం వెంకంపేట గ్రామంలో చేపట్టిన ప్రచార కార్యక్రమానికి గ్రామస్తుల నుండి సాధర స్వాగతం లభించింది. గ్రామస్తులు అభ్యర్థి విజయచంద్రకు హారతులు ఇచ్చి ఆశీర్వాదం పలుకుతూ మద్దతు తెలపడంతో ప్రచార కార్యక్రమం జోష్ ను నింపింది. ఈ సందర్భంగా నాయకులు ఇంటింటా ప్రచారాన్ని చేపట్టి తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు రానున్న ఎన్నికల్లో అధికారంలోకి రావడంతోనే బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ పేరిట పథకాలను ప్రకటించారని వాటి ద్వారా ప్రతి పేద కుటుంబానికి సంవత్సరంలో లక్ష రూపాయలు పైబడి ఆర్థిక సహకారం అందుతుందని మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం, ఏడాదిలో మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగాను ఇస్తారని 45 ఏళ్లు దాటిన మహిళలకు సంవత్సరంలో 15 వేల రూపాయలు ఆర్థిక ప్రోత్సాహం కింద అందించడం జరుగుతుందని మరింత ముఖ్యంగా అప్పులు చేసి పప్పుకూడు మాదిరి కాకుండా సంపదను సృష్టించడం ద్వారా సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమల్లోకి తీసుకువచ్చి రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి పాటుపడతామని భవిష్యత్తు తరాలను దృష్టిలో ఉంచుకొని విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు నాయుడు అని ఆయన పాలనలోనే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని ప్రజలు మద్దతు ఇచ్చి సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఆశీర్వదించాలని ఎంపీగా కొత్తపల్లి గీతను బిజెపి పార్టీ తరపున కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్నారని ఆమె కూడా కమలం గుర్తుపై ఓటు వేసి ఆశీర్వదించి ఎంపీగా గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమం యావత్తు ప్రజల ఆదరాభిమానాలు తోరగనుగా పెద్ద ఎత్తున మద్దతు పలకడంతో విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు జాగాన రవికుమార్ గొట్టాపు గౌరీశ్వరి ఒడితి శ్రీరామ్ లత పాటు జనసేన బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బాబూ జగ్జీవన్ రామ్‌కు నివాళులు



**పార్వతీపురం, ఏప్రిల్ 5, మేజర్‌న్యూస్:** బాబూ జగ్జీవన్ రామ్ 117వ జయంతి సందర్బంగా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరం లో జిల్లా షెడ్యూలు కులముల సంక్షేమం, సాధికారిత శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్ ఎస్ శోబిక జ్యోతి ప్రజ్వలన చేసి బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. బాబూ జగ్జీవన్ రామ్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జి కేశవ నాయుడు, జిల్లా షెడ్యూలు కులముల సంక్షేమం, సాధికారిత అధికారి గయాజుద్దీన్, జిల్లా మత్స్య శాఖ అధికారి తిరుపతయ్య, కలెక్టర్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యుత్తులైన్‌ల పరిధిలో చెట్లు కొమ్మలు తొలగింపు

**- ఏఈ శంకరరావు వెల్లడి**
**- గాలులు వీచే సమయంలో విద్యుత్తు సరఫరాకు ఇబ్బందులు లేకుండా చర్యలు**



**గరుగుబిల్లి, ఏప్రిల్ 5, మేజర్‌న్యూస్:** పార్వతిపురం మన్యం జిల్లా విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆదేశా లు మేరకు పార్వతీపురం నుండి గరుగుబిల్లి మండల కేంద్రానికి విద్యుత్తు సరఫరా చేసే 33 కెవి లైన్ పరిధిలో విద్యుత్తు లైన్ లకు ఆను కుని ఉన్నచెట్లు కొమ్మలను శుక్రవారం తొలగించేందుకు అధికారులు తగుచర్యలు చేపట్టారు. ఈమేరకు విద్యుత్తు లైన్ల పరిధిలో చెట్లు కొమ్మలు తొలగించడంతో ఉదయం ఏడునుంచి మధ్యాహ్నం ఒంటి గంటవరకు విద్యుత్తు సరఫరాను నిలుపుదల చేశామని మండల విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ బొంతాడ శంకరరావు తెలిపారు. విద్యుత్తులైన్లు పరిధిలో చెట్లు కొమ్మలను తొలగించని యెడల గాలులు వీచే సమయంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడే అవకాశం ఉన్నందున కొమ్మలను తొలగించేందుకు చర్యలు చేపట్టామన్నారు. గరుగుబి ల్లి విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని ఆయా గ్రామాలకు విద్యుత్తు సరఫరాచేసే విద్యుత్తు లైన్లు పరిధిలో ఉన్నచెట్లు కొమ్మలను తొలగించడం జరిగిందని ఏఇ శంకరరావు తెలిపారు.

**సూర్య పార్వతీపురం**

# సంక్షేమ పాలనకు మద్దతు తెలపండి

**- సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే రాజన్న, మావుడి బ్రదర్స్**
**- సాలూరు నియోజకవర్గం - మక్కువ మండలం - కాశీపట్నం, కొండరేజూరు గ్రామం**



ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో అవినీతికి తావు లేకుండా సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందజేశారని సాలూరు ఎమ్మెల్యే పీడిక రాజన్న దొర గారు,మావుడి సోదరులు అన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో శుక్రవారం మధ్యాహ్నం మక్కువ మండలం కాశీపట్నం మరియు కొండరేజూరు గ్రామంలో సార్వత్రిక ఎన్నికల ప్రచారం మావుడి సోదరులు తో సాలూరు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పీడిక రాజన్న దొర గారూ కలిసి ప్రచారం నిర్వహించారు కాశీపట్నం, కొండరేజూరు గ్రామస్తులు పెద్దయెత్తున పాల్గొని పూల మాలలతో ఘన స్వాగతం పలికి బ్రహ్మ రథం పట్టారు. ప్రజలంతా సీఎం జగన్మోహన్ రెడ్డిగారి సంక్షేమ పాలనకు మద్దతు తెలపాలని, రాష్ట్రంలో సంక్షేమం అభివృద్ధి జరగాలంటే రెండు బటన్లూ ఫ్యాన్ గుర్తు మీద నొక్కి అత్యధిక మెజారిటీతో వైసీపీని గెలిపించాలని గ్రామస్థులను కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పార్టీ శ్రేణులు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచారంలో

# దూసుకుపోతున్న అలజంగి

**సంక్షేమాన్ని గుర్తించి మరో మారు ఆదరించండి**



**పార్వతీపురం, ఏప్రిల్ 5, మేజర్‌న్యూస్:** ఎన్నికల ప్రచారంలో పార్వతీపురం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి అలజంగి జోగారావు రోజురోజుకీ కార్యకర్తలు నాయకుల్లో జోష్ను నింపుతూ దూసుకుపోతున్నారు. రోజుకో మాధురి పద్ధతిలో ప్రచారాన్ని కొనసాగిస్తూ ఓటర్లను ఆకట్టుకుంటూ ప్రజల మద్దతును పొందుతూ వెళ్తుండడంతో రానున్న ఎన్నికల్లో గెలుపు ధీమా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకత్వం కనిపిస్తుంది. శుక్రవారం ఉదయం పట్టణంలో 27 వార్డు రెండో పూట పదవ వార్డులో ప్రచార కార్యక్రమాన్ని వినూత్న రీతిలో ప్రారంభించి ప్రజల మనసును ఆకట్టుకున్నారు. ఇంటింటా ప్రచారం కొనసాగిస్తూ అవ్వ తాతలనుఆప్యాయంగా పలకరిస్తూ చిన్నారులను ముచ్చటిస్తూ ముందుకు వెళ్లారు. ఈ సందర్భంగా ఆయా కుటుంబాలతో సంభాషిస్తూ గత ఐదేళ్లుగా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆర్థిక కష్టాలను కరోనా ఇబ్బందులను సైతం లెక్కచేయకుండా ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాల అమలు పైనే దృష్టి పెట్టి వృద్ధులకు వికలాంగులకు వితంతువులకు ఇతరత్రా ఆసరాలని కుటుంబాలకు సంక్షేమ పథకాలను క్రమం తప్పకుండా ఒకటో తేదీన వలంటీర్ల ద్వారా ఇంటి వద్దకే అందే విధంగా చర్యలు చేపట్టి ప్రజలు కష్టసుఖాలలో ముందున్నారని గుర్తు చేశారు. రాష్ట్ర అభివృద్ధి కోసం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని దీవించాలని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గత మెజారిటీకి మించి అత్యధిక మెజార్టీని అలజంగి జోగారావు అనే మీ బిడ్డకు ఆశీర్వదించాలని కోరారు. ఐదేళ్లుగా ప్రజల మధ్య ఉంటూ కష్ట సుఖాలను పంచుకుంటూ నియోజకవర్గ అభివృద్ధికి పాటు పడ్డానని మరింత అభివృద్ధి జరగాలంటే మరో అవకాశం ఇవ్వాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఇందుపూర్ గుణేశ్వరరావు పట్టణ పార్టీ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ మంత్రి రవికుమార్ పెద్ద సంఖ్యలో కార్యకర్తలు శ్రేణులు పాల్గొన్నారు.

# బాబు జగజ్జీవన్ రామ్ కు మలసాల ఘన నివాళులు

## తుమ్మపాలలో గడప గడపకు ప్రచారం.

అనకాపల్లి, ఏప్రిల్ 5, మేజర్ న్యూస్: అనకాపల్లి మండలం తుమ్మపాల మేజర్ పంచాయతీ ఇందిరా నగర్ లో బాబు జగజ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్ కుమార్ శుక్రవారం పూలమాలలు వేసి నివాళు లర్పించారు. వైసిపి నాయకులు ఏపీ ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ అథారిటీ చైర్మన్ దంతులూరు దిలీప్ కుమార్, స్థానిక సర్పంచ్ తట్ట పెంటయ్య నాయుడు ఆధ్వర్యంలో స్థానిక ప్రజలను కలిసి ఓటును అభ్యర్థించారు. ప్రజా సంక్షేమ పథకాలను కొనసాగించేలా అనకాపల్లి ఎంపీ బూడి ముత్యాల నాయుడు, ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్ కుమార్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా యాతపేట వీధిలో సామాజిక భవనం వద్ద భరత్ కుమార్ ప్రజలతో మమేకమయ్యారు. స్థానిక సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కారానికి తప్పనిసరిగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

యాతపేటలో మలసాలకు మద్దతు

తుమ్మపాల ఇందిరానగర్, యాతపేట వీధిలో పలువురు పెద్దలతో, స్థానిక యువతతో కలిసి అక్కడి సమస్యలపై చర్చించారు. రాబోయే ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఫ్యాను గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీ నివ్వాలని మలసాల భరత్ కుమార్ ప్రజలను కోరారు. గ్రామ ప్రజలు



ఆయనకు మద్దతును తెలియజేసారు.

కొత్తపేట వీధిలో గడపగడపకు..

తుమ్మపాల ప్రాంతంలో ఉన్న కొత్తపేట వీధి ప్రాంతంలో ప్రజల్ని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మలశాల భారత్ కలిసి స్థానిక సమస్యలపై చర్చించారు. అనంతరం తుమ్మపాల మండలంలో కొత్తపేట వీధిలో పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మలసాల భరత్ కుమార్ విచ్చేసి దర్శించుకున్నారు

## ఘనంగా బాబు జగజ్జీవన్ రాయ్ జయంతి వేడుకలు



ఆనందపురం,ఏప్రిల్5 మేజర్ న్యూస్ మండలం లో వేములవలస పంచాయతీ ఎస్సి కాలనీలో మాజీ ప్రధాని బాబు జగజ్జీవన్ రాయి 117 వ జయంతి వేడుకలు ఘనంగా ,సియాద్రి రాంబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఉత్తరాంధ్ర దళిత నాయకులు,ఉమ్మడి రాష్ట్రల మాల మహానాడు వ్యవస్థాపకులు భాగం గోపాలరావు హాజరయ్యారు. ముందుగా బాబు జగజ్జీవన్ రాయ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ,భాగం గోపాలరావు మాట్లాడుతూ... బాబు జగజ్జీవన్ రాయి బీహార్ రాష్ట్రం నుంచి 12 సార్లు లోక్ సభకు ఎన్నికయ్యారు తెలిపారు. భారతదేశానికి ఉప ప్రధాని,రక్షణ మంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి,రైల్వే శాఖ మంత్రిగా అనేక సేవలందించారన్నారు.అంతేకాక రైల్వేశాఖ మంత్రిగా ఉన్నప్పుడు లక్షలలో దళితులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన ఏకైక వ్యక్తి ఎవరైనా ఉన్నారంటే బాబు జగజ్జీవన్ రాయినని కొనియాడారు.కనుక ఆయన జయంతిని బడుగు బలహీన వర్గాలు ఎప్పటికీ గుర్తు పెట్టుకుంటారని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక దళిత సంఘాల నాయకులు ప్రజలు మహిళలు పాల్గొన్నారు.

## నూతన డైరెక్టర్ కు అభినందనలు



గాజువాక, ఏప్రిల్ 5 మేజర్న్యూస్:విశాఖ స్టీల్ ప్లాంట్ డైరెక్టర్ (ఫైనాన్స్)గా బాధ్యతలు స్వీకరించిన సీహెచ్ఎస్ఆర్ వీజీకె.గణేష్ ను ఇంటక్ ప్రధాన కార్యదర్శి మంత్రి రాజశేఖర్ నేతృత్వంలో నా యకులు శుక్రవారం కలిసి అభినందనలు తెలిపారు. ప్లాంట్ ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా ఆర్థికంగా బలపర్చాలని, కార్మికులకు సకాలంలో జీతాలు ఇవ్వాలని కోరా రు. అదే విధంగా కార్మికుల ప్రధాన సమస్యలను పరిష్కరించాలని విన్నవించారు. సంస్థ ప్రగతి కోసం చేపట్టే కార్యక్రమాలకు యూనియన్ తరుపున పూర్తి సహాకారం అందిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో అధ్యక్షుడు నీరుకొండ రామచంద్రరావు, నాయకులు కారు రమణ, కొవిరి అవతారం, మంత్రి గోపినారా యణ, జి.ప్రభాకర్రెడ్డి, మోహన్, పీవీ.రమణమూర్తి, పోతయ్యరెడ్డి, గంగవరం గోపి, బి.వరహాలబాబు, సీహెచ్.సుదర్శనం, మింది దేముడు, ఎస్ఏ.నాయుడు, మధు, జి.అప్పలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మర్రిపాలెం పోలీస్ చెక్ పోస్ట్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ.



అనకాపల్లి, ఏప్రిల్ 5, మేజర్ న్యూస్: అనకాపల్లి జిల్లా సబ్బవరం మండలంలో ఎన్నికలకు సంబంధించి ఏర్పాటు చేసిన సబ్బవరం టోల్ గేట్ వద్ద ఉన్న మర్రిపాలెం పోలీస్ చెక్ పోస్ట్ ను జిల్లా ఎస్పీ కే వీ మురళి కృష్ణ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేసి, స్వయంగా వాహన తనిఖీలు పర్యవేక్షించారు. కేంద్ర పోలీస్ బలగాలు జిల్లా పోలీస్ సిబ్బందితో మాట్లాడుతూ అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని, వాహన తనిఖీలు ముమ్మరం చేయాలన్నారు. అక్రమ మద్యం, నాటు సారా, గంజాయి రవాణా అరికట్టాలని, నగదు, ఉచితాలు పంపిణీ నిరోధించాలని, ఎన్నికల నియమావళి ఉల్లంఘనల పై కేసులు నమోదు చేయాలని తెలిపారు.

## వేములవలసలో ఇంటింటాఎన్నికల ప్రచారంలో వైసిపి



ఆనందపురం ఏప్రిల్ 5 మేజర్ న్యూస్ : మండలం లో వేములవలస గ్రామంలో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో స్థానిక శాసన సభ్యులు శ్రీ ముత్తంశెట్టి శ్రీనివాసరావు బలపరుస్తూ ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. వైయస్సార్సీపి పార్టీ అభ్యర్థులను గెలిపించి జగన్మోహన్ రెడ్డి ని ముఖ్యమంత్రి,ని చేయాలని కోరారు, ఈ సందర్భంగా గత నాలుగున్నరలుగా చేసిన అభివృద్ధి కార్యక్రమాలు వివరిస్తూ మరల వైఎస్ఆర్సిపి పార్టీని గెలిపించాలని,ఇంటి వద్దకే పథకాలు రావాలంటేఫ్యాన్ గుర్తుకి ఓటు వేయాలని,కోరారుఈ అసందర్భంగా కరపత్రలు పంపిణీ చేసి ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండపార్టీ అధ్యక్షుడు బంక సత్యం , పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ,మజ్జి వెంకటరావు,జ్ సీ ఎస్ కన్వీనర్ గండ్రెడ్డి శ్రీనివాస్, ఎంపీటీసీ కోరాడ దశరద రాంబాబు, మాజీ సర్పంచ్ కోరాడ అప్పల సోమినాయుడు, ,,యూత్ ప్రెసిడెంట్స్ స్వామి ,మాజీ ఎంపీటీసీ పడాల రాము స్థానిక ప్రజా ప్రతినిధులు,కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## వాస్తవాలు తెలుసుకోకుండా సీఎం రమేష్ నిందలు వేయడం తగదు- ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ



చోడవరం ఏప్రిల్ 5 ,మేజర్ న్యూస్– జిఎస్టి అధికారులు విధి నిర్వహణలో భాగంగా టైల్ షాపు పై దాడులు నిర్వహిస్తే, తామే చేయించామని సీఎం రమేష్ నిందలు వేయడం తగదని స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ అన్నారు. స్థానిక వైసీపీ కార్యాలయంలో శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ గురు గురువారం బుచ్చిబాబు టైల్ షాప్ పై అధికారులు దాడులు చేసిన విషయం తెలిసినదే. అయితే దాడులు తామే చేసామని మా పై బురదజల్లే కార్యక్రమం అనకాపల్లి ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ అనడం హాస్యాస్పదమని, దాడులు చేయించే సంస్కృతి వారికి విమర్శించారు. లేని,పోనీ ఆరోపణ చేస్తే ఉపేక్షించేది లేని, అవసరమైతే తప్పుడు ఆరోపణ చేసిన వారిపై కేసులు పెట్టి న్యాయ పోరాటానికి సిద్ధమన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు దొడ్డి వెంకటరావు, వైస్ ఎంపీపీ బుద్ధ గంగరాజు, మల్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## డైట్ కళాశాలలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

అనకాపల్లి, ఏప్రిల్ 5, మేజర్ న్యూస్: డైట్ కళాశాల ప్రాంగణంలో బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి వేడుకలు డైట్ ఎన్.ఎస్.ఎస్ యూనిట్ విద్యార్థినీ, విద్యార్థుల ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్, కళాశాల ప్రిన్సిపాల్ ఎ. వైకుంట రావు ముఖ్య అతిథులుగా పాలుగొన్నారు. ఈ సందర్భంగా బాబు జగ్జీవన్ రామ్ జీవిత చరిత్ర ఎంతో స్పూర్తిదాయకం అని, విద్యార్థిని విద్యార్థులకు ఆయన ఆదర్శం అని ప్రసంగిస్తూ, అయన ఒక భారత స్వాతంత్ర్య ఉద్యమకారుడని, బీహార్ లో రాజకీయ నాయకుడు అని పేర్కొన్నారు. అంతను నడయాడిన నేల పై మనం జీవిస్తున్నందుకు గర్వపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డైట్ ఎన్.ఎస్.ఎస్ యూనిట్ కార్యక్రమ అధికారి బి.సుధీర్ కుమార్, డైట్ ఎన్.ఎస్.ఎస్ యూనిట్ ఫ్యాకల్టీ



కోఆర్డినేటర్ కె .మోహన్ రావు, డైట్ ఎన్.ఎస్.ఎస్ యూనిట్ 30 మందీ వాలంటీర్లు పాల్గొన్నారు.

# జాతీయ రహదారికి అనుకొని ఆక్రమణ

## ఎన్నికల కోడ్‌లో జోరుగా అక్రమ నిర్మాణాలు

## సచివాలయ సర్వేయర్‌పై తిరుగుబాటు

అనకాపల్లి, ఏప్రిల్ 5, మేజర్ న్యూస్: రానున్న ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రమంతా ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ఎన్నికల విధుల్లో అధికారులు బీజీ బీజీగా ఉండటం కొందరు అక్రమణదారులకు అవకాశంగా మారింది. ప్రభుత్వ భూముల్ని చదును చేసి అనధికార నిర్మాణాలను శరవేగంగా చేపట్టేస్తున్నారు. మండలంలోని కాపుశెట్టివానిపాలెం జంక్షన్‌లో జాతీయ రహదారి ఆనుకుని సర్వే నెం.11 ప్రభుత్వ భూమిలో ఎదెచ్చగా అక్రమ భవన నిర్మాణ పనులు జరుగుతున్నాయి. పది రోజులు క్రితం స్థలాన్ని చదును చేసి జేసీబీతో పునాది గోతులు తీయడంతో స్థానికులు రెవెన్యూ, పంచాయతీ అధికారులకు పిర్యాధులు చేసారు. దింతో పంచాయతీ అధికారులు స్పందించి నిర్మాణ పనులు నిలిపివేయాలని ఆదేశించడంతో పనులు నిలిపివేసిన అక్రమణదారుడు అదును చూసి ఈ నెల 31న ఆదివారం నాడు పనులు మొదలుపెట్టి ఐదడుగల ఎత్తు పిల్లర్లు వేసేసి శరవేగంగా నిర్మాణ పనులు చేపడుతున్నాడు. రెవెన్యూ అధికారులు అటువైపు కనీసం కన్నెత్తి కూడా చూడటం లేదు. ప్రభుత్వ స్థలంలో చేపడుతున్న నిర్మాణాన్ని నిలిపివేయాల్సింది పోయి ప్లాన్ అప్రువల్‌కు దరఖాస్తు చేసుకోవాలని పంచాయతీ అధికారులు వింతగా నోటీస్ జారీ చేసి చేతులు దులుపుకున్నారు. జాతీయ రహదారి ఆనుకుని ఉండటంతో ఈ స్థలం మార్కెట్ విలువ రూ.20 లక్షల వరకు ఉందని బోగట్టా. అంతకు ముందు గ్రామస్తుల పిర్యాధు మేరకు సదరు స్థలం సర్వే నెం.11 ప్రభుత్వ భూమిగా నిర్ధారించేందుకు వచ్చిన సచివాలయ సర్వేయర్‌పై సదరు ఆక్రమణదారుడు



దురురుసుగా ప్రవర్తించడం, ఆమెను వక్తిగతంగా కించపరిచేలా చేసిన వాఖ్యలను సెల్‌ఫోన్‌లో చిత్రీకరించారు. గ్రామంలో ఆ వీడియో వాట్సాప్ గ్రూపుల ద్వారా చక్కెర్లు కొడుతుంది. ఇప్పటికైనా ఉన్నత అధికారులు ఆక్రమణలు అరికట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## బాబు జగజీవన్ రామ్‌కు

# నివాళులర్పించిన కొణతాల



అనకాపల్లి, ఏప్రిల్ 5, మేజర్ న్యూస్: స్థానిక అరుంధతి నగర్ లో బాబు జగ జీవన్ రామ్ 117 వ జయంతి సందర్భంగా అరుంధతి నగర్ స్థానిక ప్రజలు ఏర్పాటు చేసిన జయంతి వేడుకలలో ముఖ్య అతిథులుగా కొణతాల రామకృష్ణ , పీలా గోవింద సత్యనారాయణ పాల్గొని బాబు జగ జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ జయంతి సందర్భంగా కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ బాబు జగ జీవన్ రామ్ దళిత కుటుంబంలో పుట్టి రాజకీయాల్లో 50 సంవత్సరాలు ఓటమి ఎరుగని నాయకుడిగా ఎన్నో అత్యున్నత పదవులు అలంకరించిన వ్యక్తి ఎవరైనా ఉన్నారు అంటే అది ఒక్క బాబు జగజ్జీవన్ రామ్ మాత్రమేనని, ఈయన చేసినటువంటి ఎన్నో ఉద్యమాలలో ఆహార ధాన్యాలు దిగుమతులు విషయంలో ఆనాడు గ్రీన్ రెవల్యూషన్ తీసుకువచ్చిన ఘనత ఒక్క బాబు జగన్ జీవన్రావుకే దక్కుతుందని అన్నారు. ఇలాగా ఆయన కోసం స్మరించుకుంటూ పోతే రోజులు సరిపోవని అన్నారు. ఈ కార్యక్రమంలో కొణతాల జగ్గారావు నాయుడు, కొణతాల సంతోష అప్పారావు నాయుడు, మల్ల శ్రీను, దూలం గోపి, పెట్ల సత్యనారాయణ, పల్లెవెల్ల రవి, పెట్ల హేమ శంకర్, పెట్ల శ్రీనివాస్, పెట్ల మణిదీప్, అరుంధతి నగర్ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నర్సీపట్నంలో "మేలుకో మహిళ" కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



నర్సీపట్నం, ఏప్రిల్ 5, మేజర్ న్యూస్ : శనివారం బలిఘట్టంలో జరగబోయే మేలుకో మహిళ" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర టిడిపి ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, వైసిపి ఎన్ని కుతంత్ర రాజకీయాలు చేస్తున్నా , చివరకు వాలంటీర్లను కూడా ప్రచారంలో వాడుకుంటున్న పరిస్థితికి దిగజారిపోయినా సరే తెలుగుదేశం మాత్రం ప్రజా సమస్యలపైనే మాట్లాడుతున్నామన్నారు. మహిళలపై ఎక్కడ అరాచకం జరిగినా, దాడులు జరిగినా గళం ఎత్తే అవకాశం తెలుగుదేశం పార్టీ మాకు ఇచ్చిందన్నారు. ప్రస్తుత పాలనలో మహిళల సమస్యలపై మహిళలందరికీ అవగాహన కల్పించడం కోసం మహిళ మేలుకో

### టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్

కార్యక్రమాన్ని శనివారం సాయంత్రం బలిఘట్టంలో బీసీ కాలనీ నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి సుమారు పదివేల మంది మహిళలు హాజరవుతారని, మహిళల ఎజెండా ఏ విధంగా ముందుకు తీసుకెళ్లాలో చర్చిస్తారన్నారు. నిత్యావసర ధరలు, గ్యాస్ ధరలు, కరెంట్ బిల్లులు పెరిగిపోయాయని అన్నింటికంటే ముఖ్యంగా దిశా చట్టం ఏమైందనే విషయంపై అవగాహన కల్పిస్తారన్నారు. 2018 నుండి 2021కే మహిళలపై 50 శాతం పైన దాడులు పెరిగాయన్నారు. మన నర్సీపట్నంలోనే మహిళలపై బాలికపై హేయమైన దాడులు జరిగాయన్నారు. ఈ దాడులపై ఎమ్మెల్యే ప్రెస్ మీట్ కూడా పెట్టరని విమర్శించారు. మహిళా మేలుకో కార్యక్రమానికి తెలంగాణ నుండి టీడీపీ నేషనల్ స్పోక్ పర్సన్ డాక్టర్ జ్యోత్స్న, ప్రొఫెషనల్ వింగ్ అధ్యక్షురాలు తేజస్విని హాజరవుతారన్నారు. సీఎం రమేష్ కుటుంబ సభ్యులు కూడా ఈ కార్యక్రమానికి హాజరవుతారన్నారు. ఈ సందర్భంగా "మేలుకో మహిళ" పోస్టర్ ను మాజీ మంత్రి అయ్యన్న సతీమణి పద్మావతి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, బలిఘట్టం గ్రామం బీసీ కాలనీ దగ్గర శనివారం సాయంత్రం మేలుకో మహిళ కార్యక్రమం భారీ ఎత్తున జరగనుందని ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని మహిళలందరూ హాజరవ్వాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సూకల రమణమ్మ మహిళా నాయకులు పాల్గొన్నారు

# దళిత జాతి ముద్దుబిడ్డ దివంగత బాబు జగ్జీవన్ రామ్.



అనకాపల్లి, ఏప్రిల్ 5, మేజర్ న్యూస్: భారత మాజీ ఉప ప్రధాని, దళిత జాతి ముద్దుబిడ్డ దివంగత బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి కార్యక్రమం అనకాపల్లి మండలం తుమ్మపాల ఇందిరా కాలనీలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధికార ప్రతినిధి, అనకాపల్లి అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఐ.ఆర్. గంగాధర్ మాట్లాడుతూ దేశంలో దళితులకు, గిరిజనులకు అధికారంలో సముచిత స్థానం కల్పించిన పార్టీ కాంగ్రెస్ అని కొనియాడారు. ముందుగ జగ్జీవన్ రావ్ విగ్రహానికి గంగాధర్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. దేశ ఉప ప్రధానిగా దళితులకు అనేక సంక్షేమ చట్టాలు అమలు చేసారని అన్నారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసి దేశ అభివృద్ధిలో బడుగు వర్గాలను భాగస్వామ్యులను చేసిందని అన్నారు. నేడు మతోన్మాదుల పాలనలో అన్ని వర్గాల ప్రజలు ఆకలి, పేదరికం, నిరుద్యోగంతో నలిగి పోతున్నారని గంగాధర్ ఆవేదన వ్యక్తం చేసారు. వచ్చే ఎన్నికల్లో బడుగు బలహీన వర్గాల ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఈ కార్యక్రమంలో అనకాపల్లి మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కట్టుమూరి నూక అప్పారావు, రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ కార్యదర్శి ఎగ్గాడ భాస్కరరావు, అనకాపల్లి పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు దాసరి సంతోష్, ఎరుకుల హక్కుల పోరాట కమిటీ అధ్యక్షుడు పూజారి నరసయ్య, ఆఫీస్ కోఆర్డినేటర్ కొల్లి సత్యారావు మొదలవారు పాల్గొన్నారు.

# కొణతాలతో కాఫీ విత్ కేడర్

అనకాపల్లి, ఏప్రిల్ 5, మేజర్ న్యూస్: అనకాపల్లి స్థానిక దిబ్బ వీధి శ్రీ సీతారామ దేవస్థానం కొబ్బరి తోటలో శుక్రవారం ఉదయం జరిగిన కాఫీ విత్ కేడర్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కొణతాల రామకృష్ణ, బిజెపి పార్టీ పార్లమెంట్ అభ్యర్థి సీఎం రమేష్ తనయుడు రిత్విక్ , మాజీ శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మళ్ల సురేంద్ర అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పాత 18 ,19 , 27 వార్డులకు సంబంధించిన నాయకులు, కార్యకర్తలు వారి వారి సమస్యలను అభ్యర్థి కొణతాలకు, రమేష్ తనయుడు రిత్విక్ కు విన్నవించుకున్నారు. మూడు వార్డుల్లో ఉన్న ప్రజా సమస్యలపై కొణతాల రామకృష్ణ సానుకూలంగా స్పందిస్తూ రేపు జరగబోయే ఎన్నికల్లో తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి ప్రభుత్వం ఏర్పడడం ఖాయమని ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మీ వార్డుల్లో ఉన్న సమస్యలపై ఖచ్చితంగా దృష్టి సారించి పరిష్కరించే విధంగా ముందుకు వెళ్తామని హామీ ఇచ్చారు. అలాగే వార్డుల్లో ఉన్నటువంటి సీతారామ దేవస్థానం, కొబ్బరి తోటలో కళ్యాణ మండపం, జగన్నాథ స్వామి దేవాలయం పునర్నిర్మానానికి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే స్థానిక కార్యకర్తలు నాయకులతో చర్చించి అభివృద్ధి చేసే దిశలో ముందడుగు వేద్దామని అన్నారు. ఈ అభివృద్ధిని మనం సాధించుకోవాలంటే కచ్చితంగా జనసేన గ్లాస్ గుర్తుపై ఓటు వేసి చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి చేయాలని అన్నారు. రిత్విక్ మాట్లాడుతూ సీఎం రమేష్ ఎవరో మీకు తెలుసా అంటూ



చెమక్కులు విసిరారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, అమిత్ షా ల ఇంటికి నేరుగా తలుపు తీసుకొని వెళ్లగలిగే వ్యక్తి ఎవరైనా ఉన్నారు అంటే అది ఒక సీఎం రమేష్ అని, అటువంటి వ్యక్తిని మనం గెలిపించుకుంటే కేంద్ర ప్రభుత్వం నుంచి కావలసినటువంటి పరిశ్రమలు గాని, అభివృద్ధి గాని ఏదైనా మనం సాధించుకోవచ్చని అన్నారు. కనుక ఉమ్మడి కూటమిలో భాగంగా బిజెపి తరపున అనకాపల్లి ఎంపీ గా పోటీ చేయుచున్న సీఎం రమేష్ కి కమలం గుర్తుపై ఓటేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసన మండలి సభ్యులు బుద్ధ నాగ జగదీష్ , తెలుగుదేశం పార్టీ నాయకులు డా,, నారాయణ రావు, సూరే సతీష్, జనసేన పార్టీ నాయకులు విల్లూరి హరికృష్ణ, మళ్ల శ్రీను, దూలం గోపి, బిజెపి నాయకులు కొణతాల అప్పలరాజు, 18,19, 27 వార్డుల తెలుగుదేశం, బీజేపీ, జనసేన నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# 21 లీటర్ల నాటుసారా పట్టివేత



చోడవరం, ఏప్రిల్ 5 మేజర్ న్యూస్– చోడవరం పట్టణంలోని కోటవీధిలో .21 లీటర్ల నాటు సారాను చోడవరం ఎస్సై శేఖరం శుక్రవారం పట్టుకున్నారు. నాటు సారాయి స్వాధీన పరచుకొని కోట వీధికి చెందిన నౌడు వెంకట్రావు పై కేసు నమోదు చేసినట్లు సీఐ బి శ్రీనివాసరావు తెలిపారు.

17వ సూర్య

# విజయనగరం

## ఘనంగా స్వర్గీయ శ్రీ బాబూ జగజ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాలు



**బొబ్బిలి, ఏప్రిల్ 5, మేజర్‌న్యూస్:** స్వర్గీయ శ్రీబాబూజగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలు బొబ్బిలి లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడమయినది. సమతాత్రయంలో భాగంగా జగజ్జీవన్ రామ్ డాక్టర్ అంబేద్కర్ శ్రీ జ్యోతీబాపూలే వీరి ముగ్గురు మహానుభావులు సమతాత్రయం అంటారని హిందూధర్మరక్షణకు ఎనలేని కృషి చేసారని ధర్మప్రచారసంస్థ సమరసత సేవాఫౌండేషన్ డివిజన్ ధర్మప్రచారకులు ధూపంవాసు అన్నారు. ఈ కార్యక్రమంలో లోక్ సత్తా జిల్లా స్టీరింగ్ కమిటీ అధ్యక్షుడు ఆకులదా మోదరరావు, యస్.ఐ శ్రీచదలవాడసత్యనారాయణ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ రామాలయ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే శంబంగి



**బొబ్బిలి, ఏప్రిల్ 5, మేజర్‌న్యూస్:** బొబ్బిలి పురపాలక సంఘం గొల్లపల్లి లో మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీ కృష్ణారావు తల్లిదండ్రులు జ్ఞాపకా ర్ధంగా నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ రామాలయ ప్రతిష్ట మహోత్సవాలు గొల్లపల్లిలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మరియు గొల్లపల్లి ప్రజలు ఆహ్వానం వరకు ఈ ఉత్సవాలకు బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు హాజరయ్యారు. అనంతరం శ్రీ సీతారాములు వారికి ప్రత్యేక పూజలు చేసి దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుమారుడు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## 2200 లీటర్ల పులిసిన బెల్లపు వూట ధ్వంసం



**బొబ్బిలి, ఏప్రిల్ 5, మేజర్‌న్యూస్:** బొబ్బిలి స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో స్టేషన్ ఇన్స్పెక్టర్ వారి సిబ్బంధితో కలిసి శుక్రవారం రామభద్రపురం మండలం, కరీందొరవలస గ్రామం లో జరిపిన దాదులలో 2200 లీటర్లు పులిసిన బెల్లపు వూట ను ధ్వంసం చేయడమైనదని బొబ్బిలి ఎస్ఇబి సిఐ బి.వి మురళీధర్ తెలిపారు. ఈ మేరకు 10 లీటర్లు నాటుసారాయి సీజు చేయటం జరిగినది. ఈ దాదులలో లో సబ్ ఇన్స్పెక్టర్లు ఎస్ వి.రామారావు, ఎల్.తిరుపతిరావు, సిబ్బంధి. బి. ఆదినారాయణ, రవి కుమార్ పాల్గొన్నారు.

# పనిచేసే ప్రభుత్వానికి ఓటు వేస్తేనే భవిష్యత్తు

## గతంలో తెదేపాది మాటల ప్రభుత్వ అయితే వైకాపాది చేతల ప్రభుత్వం

**పూసపాటిరేగ, ఏప్రిల్ 5, మేజర్‌న్యూస్:** గతంలో చంద్రబాబు నాయుడు సుదీర్ఘకాలం పాలించినప్పటికీ రాష్ట్రానికి ఒరిగిందేమీ లేదని వైసీపీ అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించి దేశానికి ఆదర్శంగా నిలిచారు అంటూ నెల్లిమర్ల వైకాపా అభ్యర్థి, ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా మండలంలోని కొల్లాయి వలస సచివాలయం పరిధిలో పులిగడ్డపాలెం, కొల్లాయివలస, మర్రిపేట పాలంకి గ్రామాల్లో ఎమ్మెల్సీ సురేష్ బాబు, వైకాపా సీనియర్ నేత కందుల రఘుబాబులతో కలిసి శుక్రవారం ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రచారానికి విచ్చేసిన బడ్డుకొండకు మహిళలు పోలవర్షాన్ని కురిపించారు. వైకాపా ప్రభుత్వంలోనే తమకు సంక్షేమ పథకాలు పారదర్శకంగా అందుతున్నాయంటూ తాము వైకాపాకే అండగా ఉంటాం అంటూ ఎమ్మెల్యే ప్రచార కార్యక్రమంలో పాల్గొని ప్రచారానికి మద్దతు పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడ్డుకొండ మాట్లాడుతూ గత తెదేపా ప్రభుత్వ హయాంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉండి రాష్ట్రానికి చేసిందేమీ లేదని, జన్మభూమి కమిటీలు పెట్టి తమ నాయకులకు కార్యకర్తలకే ఉపాధి కల్పించారు అంటూ విమర్శించారు. వైకాపా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిరుపేదలను గుర్తించి వారందరికీ సంక్షేమ



పథకాలను అందించడమే కాకుండా, గ్రామాల్లో సచివాలయ వ్యవస్థలను ఏర్పాటు చేసి సేవలను అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. మళ్లీ రానున్న శాసనసభ,, పార్లమెంట్ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వస్తే రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పదంలో నడిపిస్తామన్న ఆశాభావాన్ని బడ్డుకొండ వ్యక్తం చేశారు.. ఈ కార్యక్రమంలో వైకాపా మండల అధ్యక్షులు పతివాడ అప్పలనాయుడు, ఎంపీపీ మహంతి కళ్యాణి, మహంతి శ్రీనివాసరావు, జడ్పిటిసి ప్రతినిధి మహంతి జనార్ధన రావు, వైస్ ఎంపీపీలు రమేష్, చంటిరాజు, నాయకులు పుప్పాల లక్ష్మీనారాయణ, త్రినాధరావు, సర్పంచులు పైడి సుజాత, నడిపేన రమణ, గణేష్ సీతారాం, మధు, బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిడిఓ కార్యాలయంలో చలివేంద్రం ఏర్పాటు



**బొబ్బిలి, ఏప్రిల్ 5, మేజర్‌న్యూస్:** బొబ్బిలి మండలంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు శుక్రవారం చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు ఎంపిడిఓ పి. రవికుమార్ తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ కార్యాలయంనాకు వచ్చిన ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈయనతో పాటు ఈఓపిఆరడీ అల్లు భాస్కరరావు, టైపిస్ట్ మురళి, సుధ తదితరులు పాల్గొన్నారు.

## 200 ఎకరాలలో పండ్ల తోటల పెంపకానికి చర్యలు



**రామభద్రపురం, ఏప్రిల్ 5, మేజర్‌న్యూస్:** ఏడాది 200 ఎకరాలలో పండ్ల జాతి మొక్కలైన మామిడి, జీడి మామిడి,కొబ్బరి, సపోటా పెంపకా నికి చర్యలు తీసుకున్నట్లు ఉపాధి హామీ పథకం ఏపీవో త్రినాధరావు తెలిపారు. శుక్రవర ము స్థానిక ఉపాధి హామీ పథకం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ200 ఎకరాలలో ఎస్సీ,ఎస్టీ లబ్దారుల ద్వారా పండ్ల తోటల పెంపకమునకు లక్ష్యంగా తీసుకున్నామని కావలసినవారు ఫీల్డ్ అసిస్టెంట్లను,టెక్నికల్ అసిస్టెంట్లను సంప్రదించాలన్నారు. పనికి వచ్చే అన్ని కుటుంబాలకు వంద రోజులు పని కల్పించే దిశగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. మండలంలో 22 గ్రామపంచాయతీ లలో ఉపాధి హామీ పనులు, మూడు పంచాయతీల్లో హౌసింగ్ సంబంధించిన పనులు జరుగుతున్నాయన్నారు. 4,500 మంది కూలీలు హాజరు అయ్యారని, ఇంకా 7వేల మందికూలీలు హాజరయ్యేటట్లు లక్ష్యంగా తీసుకున్నమన్నారు. అన్ని గ్రామాల్లో ఉదయం 6 గంటల నుండి 11 గంటల వరకు పనిలో ఉండాలని మొదటి ఫోటో ఎన్ యమ్ యమ్ ఎస్ లో పెట్టాలన్నారు. అలాగే మధ్యాహ్నం మూడు గంటల నుండి 6 గంటల వరకు పనిలో ఉండాలన్నారు. పనిలో నాణ్యత పాటించి కొలతల ప్రకారం పని చేయాలన్నారు. రోజువారి కూలి 300 రూపాయలు వచ్చేటట్లు విధి విధానాలు రూపకల్పన చేశామన్నారు. పని ప్రదేశంలో కూలీలు త్రాగు నీరు ఉంచుకోవాలన్నారు. పని ఒకే దగ్గర అయినట్లయితే తాటి ఆకులతో పందిరిలా ఏర్పాటు చేస్తున్నామని, కొత్తగా టెంట్లు పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ముఖ్యంగా చెరువు పనులతో పాటు, కొత్త పనులు ట్రెంచ్ పనులు, పండ్లు తోట పంట పనులు చేపడతామన్నారు.

## ఘనంగా బాబూ జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**చీపురుపల్లి, ఏప్రిల్ 5, మేజర్‌న్యూస్:** పట్టణంలోని జి.అగ్రహారం ప్రజా గ్రంథాలయం ఆవరణలో ఆశయ యూత్ అసోషియేషన్ ఆధ్వర్యంలో బాబు జగజ్జీవన్ రామ్ 117వ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించి, నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆశయ యూత్ అసోషియేషన్ అధ్యక్షుడు రెడ్డి రమణ, ఉపాధ్యాయులు డోల నాగరాజు, గ్రంథాలయం పాఠకులు శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## బడ్డుకొండ సమక్షంలో 30 కుటుంబాలు చేరిక



**పూసపాటిరేగ, ఏప్రిల్ 5, మేజర్‌న్యూస్:** మండలంలోని కొల్లాయవలస సచివాలయం పరిధిలో మత్స్యకార గ్రామమైన పులిగడ్డ పాలెం తో పాటు కొల్లావలస గ్రామానికి చెందిన 30 కుటుంబాలు జనసేన, తెదేపాలను వీడి వైకాపాలో ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు సమక్షంలో పులిగడ్డ పాలెం లో అధికారికంగా చేరారు. వీరందరికీ ఎమ్మెల్యే బడ్డుకొండ, ఎమ్మెల్సీ సురేష్ బాబు సమక్షంలో వైకాపా కండువాలను వేసి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో ఉప సర్పంచ్ కేశం ఎర్రయ్య తో పాటు ఎనిమిదవ వార్డ్ మెంబర్ బుసకల రాజారావు ,తోపాటు మరికొందరు మత్స్యకార కుటుంబాలు వైసీపీలో చేరారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి తమ గ్రామాలు మరింత అభివృద్ధి చెందాలన్న ఉద్దేశంతో జనసేన, తెదేపా పార్టీలను వీడి వైసీపీలో చేరినట్లు ఆయా కుటుంబాలకు చెందిన మహిళలు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నేత కందుల రఘుబాబు, ఎంపీపీ మహంతి కళ్యాణి, వైకాపా మండల అధ్యక్షులు పతివాడ అప్పలనాయుడు, జెసిఎస్ మండల కన్వీనర్ మహంతి శ్రీనివాసరావు, జడ్పిటిసి ప్రతినిధి మహంతి జనార్ధన రావు, త్రినాధరావు సర్పంచ్ఛ పైడి సుజాత, మధు, బాబు తదితరులు పాల్గొన్నారు.

## చిన్న శిర్లాంలో టిడిపి ఎన్నికల ప్రచారం

**రేగిడి, ఏప్రిల్ 5, మేజర్‌న్యూస్:** మండలం చిన్న శిర్లాం గ్రామం లో శుక్రవారం టిడిపి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి రాజాం నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి కోండ్రు మురళీ మోహన్ పాల్గొన్నారు. గ్రామప్రజలు మంగళవాయిద్యాలతో ఎదురెల్లి పుష్ప గుచ్చాలతో స్వాగతం పలికారు. మహిళలు కుంకుమ బొట్టు,, మంగళహా రతులు ఇచ్చి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన చంద్రబాబు నాయుడు రూపకల్పన చేసిన సూపర్ సిక్స్, బిసి డిక్లరేషన్ గురించి ప్రజలకు వివరించారు. రాష్ట్రంలో అధికధరలు, పన్నులు, చార్జీలు, అప్పులు బాదుడు తో ప్రభుత్వం ఒక్కోకుటుంబానికి 8లక్షలరూపాయులు భారం మోపిందన్నారు. ఆటో డ్రైవర్ లకు పదివేలు ఇస్తూ టాక్స్ లు, పెట్రోల్ డీజిల్ ధరలు,పోలీస్ చలానాలు మద్యం రేట్లు పెంచి లక్షల్లో దోచుకోవడం జరుగుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో టిడిపి కూటమి ని గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షు లు కిమిడి అశోక్ కుమార్, మాజీ డిసిసిబి ఉపాధ్యక్షులు దూబ ధర్మారావు, మండల తెలుగు యువత అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు, మాజీ జడ్పీటీసీ ఎం ఉషారాణి, నాయకులు గేదెల బాలమురళి, పాలూరి రామినాయుడు, గురాన రమేష్, పాలవలస రామచంద్రినాయుడు,తునివాడ ధనుంజయ్, పైల వినయ్, మజ్జి దాలినాయుడు, బాలి రామినాయుడు, ధనుంజయ్ రాజాం మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## కళావతి జోరుగా ఎన్నికల ప్రచారం



**సీతంపేట, ఏప్రిల్ 5, మేజర్‌న్యూస్:** పార్వతీపురం మన్యం జిల్లా సీతంపేట మండలం పుబ్బాడ, దోనుబాయి, కె. వీరఘట్టం, చిన్నపల్లకి పంచాయతీలలోశుక్రవారఎన్నికల ప్రచారంలో శాసన సభ్యురాలు శ్రీమతి విశ్వాసరాయి కళావతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలతో ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ. ప్రజలకు నేరుగా సంక్షేమ ఫలాలు అందాలంటే మళ్ళీ జగన్ మోహన్ రెడ్డి గారిని గెలిపించాలని, అర్హతే కొలమానముగా ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందుతున్నాయని, మళ్లీ మన పిల్లల భవిష్యత్తు మెరుగుపడాలంటే అది జగనన్నతోనే సాధ్యమని, విద్య, వైద్య, ఆరోగ్యం పట్ల జగన్మోహన్ రెడ్డి గారి ప్రభుత్వంలో ప్రజలకు ఎంతో మేలు జరిగిందని, రాబోయే కాలంలో ప్రజలకు మంచి జరగాలంటే అది జగనన్నతోనే సాధ్యమని ఈ సందర్భంగా స్థానిక ప్రజలతో మాట్లాడుతూ గుర్తు చేశారు.

## శ్రీనివాస రావు ఇంటిని ముట్టడించడం దారుణం



**నెల్లిమర్ల, ఏప్రిల్ 5, మేజర్‌న్యూస్:** మిమ్స్ ఉద్యోగులు ఆ సంస్థ హెచ్ ఆర్ మేనేజర్ ఆరిపాక శ్రీనివాసరావు ఇంటిని శుక్రవారం ముట్టడించారు. నెల్లిమర్ల నగరపంచాయతీ పరిధి జరజాపుపేటలోని హెచ్ఆర్ శ్రీనివాసరావు ఇంటికి మిమ్స్ ఉద్యోగులు ఉదయం 7.30 సమయంలో పెద్ద ఎత్తున చేరుకుని ముట్టడించారు. ఉద్యోగులు పెద్ద ఎత్తున నినాదాలు చేసి తమ సమస్యలు పరిష్కరించాలని కోరారు. పాత ఒప్పంద పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. శ్రీనివాసరావుపై వ్యక్తిగత విమర్శలు చేయడంతో పాటు తీవ్రస్థాయిలో శాపనార్థాలు పెట్టారు. దీంతో జనరల్ మేనేజర్ శ్రీనివాస రావుతో పాటు కుటుంబ సభ్యులు ఇంటిలోనే ఉండిపోవాల్సి వచ్చింది. వందలాది మంది ఉద్యోగులు ఇంటిని చుట్టుముట్టడంతో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ఉద్యోగులు సుమారు మూడున్నర గంటలు ఇంటిని చుట్టుముట్టారు. అలాగే విధులకు హాజరవుతున్న అదే గ్రామానికి చెందిన ఇద్దరు మిమ్స్ ఉద్యోగుల ఇళ్లను కూడా ముట్టడించి నిర్బందించారు. విషయం తెలుసుకున్న భోగాపురం ఎస్ఐ వెంకటేశ్వరరావు, ఎస్ఐలు రామ గణేష్, కృష్ణమూర్తి, హరిబాబునాయుడు, సన్యాసి నాయుడు సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితి అదుపు తప్పకుండా చర్యలు చేపట్టారు. జరజాపుపేటలో హెచ్ ఆర్ శ్రీనివాసరావుతో పాటు రాజారావు, శ్రీనివాసరావు అనే ఉద్యోగులపై విజయనగరం పట్టణ పరిధి వైఎస్ఆర్ నగర్ కు చెందిన మరో ఉద్యోగి తిరుపతినాయుడుపై ఉద్యోగులు దాడి చేశారని పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు యాజమాన్యం ప్రతినిధులు తెలిపారు.

## సూపర్ సిక్స్ పథకాలతోనే అభివృద్ధి

### వైసీపీని వీడి టిడిపిలో పలువురు ఎంపీ ఆధ్వర్యంలో చేరిక



**పలాస, ఏప్రిల్ 5, మేజర్‌న్యూస్:** వజ్రపుకొత్తూరు మండలం పల్లిసారధి లో ఎన్నికల ప్రచారం లో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదరి ఉమ్మడి అభ్యర్థి శ్రీమతి గౌతు శిరీష, ఎంపీ రామ్మోహన్ నాయుడు. ఈ సందర్భంగా వైసిపి వీడిన పలువురు సినియర్ కార్యకర్తలు నాయకులు అర్జీ శ్యామల రావు, బత్తిని సోమయ్య, రెయ్య జనకిరావ్, ఉపర్పల్లి గాయత్రి, బత్తిని పురుషోత్తం తో పాటు 30 కుటుంబాలు తెలుగుదేశం పార్టీ లో కి కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించారు. పన్నుల భారం తో పాటు చెత్త పై పన్ను వేసిన వైసిపి చెత్త ప్రభుత్వమని, సూపర్ సిక్స్ పథకాలు వలన ప్రయోజనాలు వివరించారు. కార్యక్రమంలో జనసేన బిజెపి మరియు పలాస మండల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎల్వీఆర్ డిగ్రీ కళాశాల ఫేర్వెల్ డే



**నరసన్నపేట, ఏప్రిల్ 5, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలోని ఎల్వీఆర్ డిగ్రీ కళాశాల ఫేర్వెల్ డే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాలుగవ సెమిస్టర్ లో ఉత్తమ ఫలితాలు సాధించినవిద్యార్థులు బి. రోజా యూనివర్శిటీ టాపర్ (10/10), జి. గాయత్రి, డి. సురేష్, డి. జయలక్ష్మి, ఆర్. సాత్విక్ లకు నగదు ప్రోత్సాహంతో పాటు ఘన సన్మానం నిర్వహించారు. విద్యార్థినీ విద్యార్థులు చదువులలో రాణించాలని, ఉన్నతమైన ఉద్యోగులుగా స్థిరపడాలని ప్రిన్సిపల్ ప్రసాద్ రావు ఆకాంక్షిస్తూ ఇటువంటి ఫేర్వెల్ ఫంక్షన్స్ నిర్వహించడం వల్ల విద్యార్థులు మధ్య అవినబావ సంబంధాలు, స్నేహ పూర్వక సంబంధాలు కొనసాగేందుకు దోహదపడతాయని, విద్యార్థులువారి భావి జీవితం పట్ల లక్ష్యంతో ముందుకు సాగాలని ఉన్నతమైన ఆశయాలతో జీవితంలో స్థిరత్వాన్ని ఏర్పరచుకుని సామాజిక స్పృహతో జీవించాలని విజ్ఞప్తి చేసిన ప్రిన్సిపల్ ప్రసాదరావు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు యాజమాన్య కమిటీ సభ్యులు. అనంతరము నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థినీ విద్యార్థులు ఆటపాటలతో అలరిస్తూ ఆహ్లాదకరంగా కార్యక్రమాన్ని నిర్వహించారు.

## ఎంపీ ఆధ్వర్యంలో టిడిపిలో చేరిన 50 కుటుంబాలు



**పలాస, ఏప్రిల్ 5, మేజర్‌న్యూస్** పలాస నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న పార్లమెంట్ సభ్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, పలాస ఉమ్మడి టిడిపి అభ్యర్థిగౌతు శిరీష ఆధ్వర్యంలో పలాస మండలం గరుడఖండి గ్రామంలో 50కుటుంబాలు వైసిపి నుంచి టిడిపి లోకి చేరారు వీరిని పార్టీలో ఆహ్వానించి టిడిపి కండువాలు కప్పిన పార్లమెంటు సభ్యుడు కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ,పలాస ఇంచార్జీ గౌతు శిరీష. టిడిపి పార్టీ అధికారంలోకి రావడానికి తమ వంతు ప్రయత్నం చేస్తామని పార్టీలో చేరిన కార్యకర్తలు నాయకులు స్పష్టం చేశారు.

## అర్చకుల స్వచ్ఛంద సేవ అభినందనీయం

### : ట్రాఫిక్ సిఐ అవతారం



**శ్రీకాకుళం, ఏప్రిల్ 5, మేజర్‌న్యూస్:** వేసవి తాపం నుండి కొంత ఉపశమనం కలిగించేందుకు మజ్జిగ ఎంతో ఉపకరిస్తుందని, స్వచ్ఛందంగా ఇటువంటి కార్యక్రమాలు చేయడం ఎంతో గొప్ప విషయం అని శ్రీకాకుళం ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అవతారం తెలిపారు. శ్రీకాకుళం పట్టణంలోని ఏడు రోడ్ల కూడలి వద్ద శ్రీ విజయ దుర్గ అమ్మవారి దేవాలయం అర్చక బృందం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మజ్జిగ పంపిణీ కేంద్రం సిఐ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రానున్న రోజులు ఉష్ణోగ్రతలో పెరుగుతుండడంతో ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని అవసరానికి అనుగుణంగా చలివేంద్రాల వద్ద గాని మజ్జిగ పంపిణీ కేంద్రాల వద్ద గాని ప్రజలు వినియోగించుకోవాలని స్వచ్ఛందంగా విజయ దుర్గ అమ్మవారు దేవాలయం వారు ఏర్పాటు చేసిన మజ్జిగ పంపిణీ కేంద్రం ఎంతోమందికి ఉపయోగపడుతుందని ఇటువంటి సేవా కార్యక్రమాలు చేస్తున్న అర్చక బృందానికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. స్వచ్ఛంద సేవా సంస్థలు ముందుకు వచ్చి ప్రజలకు వేసవి తాపం నుండి రక్షించే విధంగా ముందుకు రావాలని ఇటువంటి కార్యక్రమాలు మరి కొంతమందికి మార్గదర్శకమవుతాయ ని సీఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ విజయ దుర్గ అమ్మవారి దేవాలయం అర్చక బృందం ఆరవల్లి సూర్యనారాయణ శర్మ ఆరవెల్లి ఫణి కుమార్ శర్మ కామేశ్వరి శర్మ ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## పారదర్శక పాలనకు మరోసారి ఓటు ద్వారా ఆశీర్వాదాలు అందించండి

### ఎంపీ బెల్లాన, ఎమ్మెల్యే శంబంగి

**బాడంగి, ఏప్రిల్ 5, మేజర్‌న్యూస్:** పారదర్శకంగా ప్రజలందరి సంక్షేమమే ధ్యేయంగా పని చేసిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని మీ అమూల్యమైన ఓటు ద్వారా మరోసారి ఆశీర్వదించాలని ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ బొబ్బిలి నియోజకవర్గం ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు అన్నారు శుక్రవారం మండలంలోని కోడూరు బాడంగి గ్రామాల్లో ఇరువురు నేతలు సార్వత్రిక ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో అవినీతికి తావు లేకుండా సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందజేశారని బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు ,ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ అన్నారు. కోడూరు గ్రామస్తులు పెద్దయెత్తున పాల్గొని పూల మాలలతో ఘన స్వాగతం పలికి బ్రహ్మ రథం పట్టారు. ప్రజలంతా సీఎం జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పాలనకు మద్దతు తెలపాలని, రాష్ట్రంలో సంక్షేమం అభివృద్ధి జరగాలంటే రెండు బటన్లూ ఫ్యాన్ గుర్తు మీద నొక్కి అత్యధిక మెజారిటీతో వైసీపీని గెలిపించాలని



గ్రామస్థులను కోరారు. ఈ కార్యక్రమంలో వారి తో పాటు జడ్పిటిసి పెద్దింటి రామారావు, ఎంపీపీ ప్రతినిధి తెంటుమధుసూదనరావు వైకాపా పార్టీ మండల అధ్యక్షులు బొమ్మినాయని వెంకట నాయుడు మాజీ జెడ్పిటిసి టి నారాయణరావు వైకాపా పార్టీ తాజా మాజీ ప్రజా ప్రతినిధులువైసీపీ నాయకులు,కార్యకర్తలు అభిమానులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మళ్లీ సంక్షేమ రాజ్యం కావాలంటే జగనన్నను ముఖ్యమంత్రిని చేయండి

## - ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి.... ధర్మాన కృష్ణదాస్ గెలిపించండి- నరసన్నపేట అంటే ధర్మాన క్రిష్ణదాస్- ధర్మానికి ఓటు ఓటు వేయండి

**జలుమూరు, ఏప్రిల్ 4, మేజర్‌న్యూస్:** జగనన్న సంక్షేమ పాలన మళ్లీ రావాలంటే... ప్రతి ఒక్కరు ఫ్యాన్ ఓటు వేసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మద్దతు పలకాలని... నరసన్నపేట నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా... ధర్మాన్ని కృష్ణదాస్ అభ్యర్థిత్వానికి మద్దతు పలికి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని రాష్ట్ర బీసీ సెల్ జోనల్ ఇన్చార్జి, నరసన్నపేట నియోజకవర్గం యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య, రాష్ట్ర సీఈసీ సభ్యురాలు ధర్మాన పద్మప్రియ లు పిలుపునిచ్చారు. శుక్రవారం జలుమూరు మండలం బొడ్డపాడు, కొమనాపల్లి పంచాయతీలో ధర్మాన కృష్ణదాస్ ఎన్నికల ప్రచారం కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా మాట్లాడుతూ... ప్రజలకు మేలు చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ని మళ్ళీ గెలిపించాలని వీరు పిలుపునిచ్చారు . నరసన్నపేట నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి పరిచిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ధర్మాన కృష్ణంరాజు కు అందరూ మద్దతు పలకలని.... ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో మళ్ళీ గెలిపించాలని వీరు పిలుపునిచ్చారు. ఈసందర్భంగా ఆయా గ్రామాల్లో





యువ నాయకులకు బ్రహ్మ రథం పట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వాన గోపి, మాజీ ఎంపీపీ బగ్గు రామకృష్ణ, పార్టీ అధ్యక్షులు కనుసు సీతారాం, పిఏసిఎస్ అధ్యక్షులు మొజ్జాడ శ్యామలరావు, పాగోటి రాజప్పలనాయుడు, యువ నాయకులు బగ్గు గౌతమ్, మండల యువజన విభాగం అధ్యక్షుడు జుత్తు నేతాజీ,మండలం పరిషత్ ప్రత్యేక ఆహ్వానితులు పైడి విటల్ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ పెరుమాళ్ల తవిటినాయుడు, జిల్లా మహిళా కార్యదర్శి గురివిళ్ళి రమణి, దాము మన్మధరావు, జెసిఎస్ కన్వీనర్ ధర్మాన జగన్, స్థానిక సర్పంచ్ ,అంపోలు తిరుపతిరావు , మాజీ సర్పంచ్ ఎంపీటీసీ మెండు క్రిష్ణ, తండ్యాల సుధ, సర్పంచులు ఎంపీటీసీలు కోన దాము , దాము మన్మధరావు, వెలమల అసిరినాయుడు, కళ్యాణం శ్రీనివాస్, దుంగ ప్రసాద్, ముకళ్ళ సత్యం, తర్ర మన్మధ, యూత్ నాయకులు కరణం తిరుపతి రావు, అర్జున్ , బోర రామకృష్ణ, రావాడ హిమంత్ వైయస్సార్ కాంగ్రెసు పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# సీతారాముల చంద్రస్వామి వారి ఆలయ సముదాయం శంకుస్థాపన



**అక్కయ్యపాలెం, ఏప్రిల్ 5, మేజర్‌న్యూస్:** విశాఖ ఉత్తర నియోజకవర్గం 46వ వార్డు లో కైలాసపురం రోడ్డు శాంతినగర్ లో గల సీతారాముల చంద్రస్వామి వారి ఆలయ సముదాయం శంకు స్థాపనల జరిగినది. ఈ కార్యక్ర మంలో ముఖ్య అతిథిగా పాల్గొని విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కె కె రాజు పాల్గొని కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్ర మంలో చైర్మన్ ఉత్తర నియోజకవర్గ ఎన్నికల పరిశీలికలు శ్రీ చొక్కాకుల వెంకటరావు, జీవీఎంసీ కో -ఓప్షన్ సభ్యులు సేనాపతి అప్పారా వు, జీవీఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకర్ రావు, కార్పొరేటర్ వావిలప ల్లి ప్రసాద్, జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు ఆళ్ళ శివ గణేష్, బి గోవిం ద్, చిన్న దూది నరసింగరావు, కోట రామారావు,కే.లావణ్య, పాల్గొన్నారు.

# ఘనంగా బాబు జగజ్జీవన్ రామ్ 116వ జయంతి



**దేవరాపల్లి, ఏప్రిల్ 5, మేజర్‌న్యూస్:** స్వతంత్ర సమర యోధుడు, భారత దేశ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ 116వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. మండలంలోని తెనుగుపూడి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలుర గురుకుల పాఠశాలలో శుక్రవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాల అభివృద్ధి కొరకు అలుపెరగని కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త , సమ సమాజ స్థాపనకు కృషి చేసిన సమతా వాది దళిత ఆశాజ్యోతి డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగరాజు, నాగేశ్వరరావు, ధనుంజయ్, తల్లిదండ్రుల విద్యా కమిటీ చైర్మన్ ఉల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకం

**అక్కయ్యపాలెం, ఏప్రిల్ 5, మేజర్‌న్యూస్:** స్వాతంత్ర్య సమరయో ధుడు, మాజీ ఉప ప్రధాన మంత్రి బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకమని వైసీపీ ఉత్తర నియోజక వర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కె కె రాజు అన్నారు.నేడు బాబూ జగ్జీవన్ రామ్ 117వ జయంతిని పురస్కరించుకొని ఆయన జాతికి చేసిన సేవలను కె కె రాజు స్మరించుకున్నారు.ఈమేరకు బాలయ్య శాస్త్రి లేఔట్ వద్దనున్న విశాఖ ఉత్తర నియోజక వర్గం పార్టీ కార్యాలయం లో బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ అత్యంత పేదరికంలో జన్మించిన జగ్జీవన్‌రామ్ అకుంఠిత దీక్షతో అత్యున్నత స్థానానికి ఎదిగారని పేర్కొన్నారు. కార్మిక పక్షపాతిగా గుర్తింపు పొందిన బాబూజీ రెండు దఫాలు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిగానూ సేవలు అందించారని తెలిపారు. అంటరాని తనం, కుల వివక్ష నిర్మూలనకు బాబూజీ పోరాడారని, దళితుల అభ్యున్నతికి ఎంతగానో పాటుపడ్డారని కె కె రాజు పేర్కొ న్నారు. జగ్జీవన్ రామ్ ఆశయాలను ప్రస్తుత ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి కొనసాగిస్తున్నారని అన్నారు. ఆయన ఆశ సాధనకు కృషి చేస్తున్న ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి కి అన్ని వర్గాల వారు నిలబడే అవసరం ఎంతైనా ఉందని. మహిళల అభ్యున్నతి పేదల నిర్మూలన ఎస్టీ, ఎస్సీ, బీసీ మైనార్టీ వర్గాల వారికి 50% రిజర్వేషన్ కల్పించిన ఒక గొప్ప నాయకుడిగా ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నారని అన్నారు. ఒక్క ఉత్తర నియోజకవర్గం లోని వార్డులకు ఓట్లకు సంబంధించి 14 వార్డులకు గాను ఎస్సీ ఎస్టీ బీసీలకు కార్పొరేషన్ ఎన్నికల్లో ప్రాధాన్యత కల్పించారన్నారు. వెనుక బడ్డ వర్గాల అభివృద్ధికి పని చేస్తున్నా ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారిని రానున్న ఎన్నికల్లో గెలిపించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. మహనీయుల ఆత్మకు శాంతి చేకూరే విధంగా ప్రజలు వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ గెలుపుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో చైర్మన్ ఉత్తర నియోజక



వర్గం ఎన్నికల పరిశీలకులు శ్రీ చొక్కాకుల వెంకటరావుగారు, జీవీఎంసీ డిప్యూటీ మేయర్ కట్టుమూరి సతీష్, ఉత్తర నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ బానాల శ్రీనివాసరావు, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకర్రావు, స్టాండింగ్ కమిటీ మెంబర్ కంటిపాము కామేశ్వరి, కార్పొరేటర్లు కే అనిల్ కుమార్ రాజు, సాడి పద్మా రెడ్డి, ఆళ్ల లీలావతి శ్రీనివాస్, ఉషశ్రీ, వావిలపల్లి ప్రసాద్, రేయి వెంకటరమణ, బర్కత్ అలీ,కేవీయన్ శశికళ, వార్డు అధ్యక్షులు గుజ్జు వెంకటరెడ్డి, నీలిరవి, పైడిరమణ, మరియు యువజన విభాగం నాయకులు, జే సి ఎస్ మండల అధ్యక్షులు,కన్వీనర్లు, ఇన్చార్జిలు, వార్డు ఎన్నికల పరిశీలికలు, సీనియర్ నాయకులు మరియు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# మహోన్నత నేత బాబు జగజీవన్ రామ్

## పట్టణంలో వేడుకగా 117వ జయంతి వేడుకలు



**అనకాపల్లి, ఏప్రిల్ 5, మేజర్‌న్యూస్:** అనకాపల్లి గవరపాలెం అరుంధతి నగర్ లో డాక్టర్ బాబు జగజీవన్ రామ్ 117వ జయంతి వేడుకలు అనకాపల్లి వైఎస్ఆర్సిపి నాయకులు ఆధ్వర్యంలో శుక్రవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అనకాపల్లి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్ కుమార్, అనకాపల్లి పార్లమెంట్ పరిశీలకులు డాక్టర్ బిశెట్టి సత్యవతి పాల్గొని డాక్టర్ బాబు జగజీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశ ముద్దుబిడ్డ భారతదేశ ఉప ప్రధానిగా దేశానికి విశేషా సేవలు అందించిన స్వతంత్ర సమరయోధులు బాబు జగజీవన్ రామ్ 117వ జయంతి వేడుకలు వైఎస్ఆర్సిపి కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించమని అన్నారు. ప్రపంచంలోనే 50 సంవత్సరాలు సుదీర్ఘ పార్లమెంటుకు ప్రాతినిధ్యం వహించిన ఏకైక నాయకుడు జగజ్జీవన్ రామ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పీలా రాంబాబు, కొణతాల భాస్కరరావు, మందపాటి జానకిరామరాజు, కొణతాల మురళీకృష్ణ, జాజుల రమేష్, గొల్లవిల్లి శ్రీనివాస్, డాక్టర్ కాండ్రేగుల యశ్వంత్, పలక రవి, ఆళ్ల నాగేశ్వరరావు, వేగి త్రినాథ్, దాడి నారాయణరావు, పెట్ల నాగేశ్వరరావు, పరదేశి నాయుడు, హేమ శంకర్, రాజు, శంకర్, విశ్వేశ్వరరావు, సన్యాసిరావు, అరుంధతి నగర్ నాయకులు పాల్గొన్నారు.

# దళిత సామాజిక స్ఫూర్తి ప్రధాత జగ్జీవన్ రామ్

## టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు

**భీమునిపట్నం, ఏప్రిల్ 5, మేజర్‌న్యూస్:** దళిత సామాజిక స్ఫూర్తికి నిదర్శనం, సంఘ సంస్కర్త, స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తికి నిదర్శనం బాబు జగ్జీవన్ రామ్ అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ 117 వ జయంతి సందర్భంగా శుక్రవారం భీమిలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు పతివాడ రాంబాబు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం గంటా నూకరాజు మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమ పోరాటంలో ప్రముఖపాత్ర పోషించిన మొట్టమొదటి దళిత ఉద్యమకారుడిగా జగ్జీవన్ రామ్ ప్రముఖపాత్ర పోషించారని అన్నారు. పతివాడ రాంబాబు మాట్లాడుతూ దళిత ఉద్యమ స్ఫూర్తికి వన్నెతెచ్చిన గొప్ప దార్శనికుడు బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు. అలుపెరగని పోరాటంతో స్వాతంత్ర్య



ఉద్యమానికి నాంది పలికారని అన్నారు. విశాఖ పార్లమెంటరీ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి డి.ఏ.ఎన్. రాజు మాట్లాడుతూ గాంధీజీ బాటలో నడుస్తూ స్వాతంత్ర్య పోరాటంలో దళితులను సంఘటితం చేయడంలో ప్రముఖ పాత్ర పోషించారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మారోజు సంజీవకుమార్, కొక్కిరి అప్పన్న, జలగడుగుల మురళి, కె.ఎస్.ఆర్. కృష్ణారావు, కుప్పిల గురుమూర్తి, గండిబోయిన పోలిరాజు, సత్తరపు చిన్న, వియ్యపు పోతురాజు తదితరులు పాల్గొన్నారు.

# అధికార పార్టీకి నూకలు చెల్లాయి

## - మూడు పార్టీలు ఒక్కటయ్యాయి
## - మాడుగుల ఉమ్మడి అభ్యర్థి పైలా ప్రసాదరావు

**దేవరాపల్లి / కె. కోటపాడు, ఏప్రిల్ 5, మేజర్‌న్యూస్:** ఆంధ్రరాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో పయనింపచేసేందుకే టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల కూటమి ఒకటిగా ఏర్పడిందని మాడుగుల నియోజకవర్గ మహా కూటమి అభ్యర్థి పైలా ప్రసాదరావు ఉద్ఘాటించారు. మండలంలోని చౌడువాడ గ్రామంలో జయహో బీసీ కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా ప్రసాదరావు మాట్లాడుతూ ఎన్డీఏ కుటుంబ అధికారంలోకి వస్తే బీసీలకు 50 సంవత్సరాలకే పింఛన్ వస్తుందన్నారు జగన్ పాలనలో బీసీలపై జరుగుతున్న దాడులు దౌర్జన్యాల నుండి రక్షణ కల్పించాలని స్థానిక సంస్థల్లో వైకాపా ప్రభుత్వం బీసీల రిజర్వేషన్ తగ్గించడంతో 16,800 మంది పదవులుకు దూరం అయ్యారు అన్నారు తాము అధికారులకు వస్తే బీసీల సామాజిక న్యాయ పరిశీలన చేసి వారి హక్కులు కాపాడుతామన్నారు దామాషా పద్ధతిలో బీసీలకు నిధులు కేటాయిస్తామన్నారు బీసీల ద్రోహి పార్టీ వైసీపీ అన్నారు బీసీలు వైసిపికి ఓటుతో బుద్ధి చెప్పాలని కోరారు కూటమి చీలిక కోసమని వైసీపీ చేస్తున్న అసత్యప్రచారాన్ని ప్రజలు ఎన్నటికీ నమ్మబోరని, ఐక్యతకు నాందిగా కూటమి రాష్ట్ర ప్రయోజనాల దిశగా ముందుకు వెళ్తుందని అన్నారు. అభివృద్ధి, సంక్షేమం అంటే కూటమి అనేలా రానున్న ఎన్నికల్లో ప్రజలే తమను గెలిపిస్తారని అన్నారు. ప్రజావ్యతిరేక విధానాలతో రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిన జగన్ ప్రభ్యత్వాన్ని ప్రజలు ఛీ కొడుతున్నారని, చంద్రన్న ప్రభుత్వం కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని తెలిపారు. ఈ సమావేశంలో ఎన్డీఏ కూటమి బిజెపి ఎంపీ అభ్యర్థి సీఎం



రమేష్ సోదరుడు సీఎం సురేష్ నాయుడు,మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రొంగలి మహేష్,నియోజవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ రాయపు రెడ్డి కృష్ణ, కె కోటపాడు మండలం బీజేపీ అధ్యక్షులు కోటాన ఈశ్వరరావు, క్లస్టర్ ఇన్చార్జ్ లు కన్నూరు సూర్యనారాయణ,లెక్కల మల్లేశ్వరరావు, సర్పంచ్ దాడి ఎరుకు నాయుడు,టిడిపి నాయకులు రాపర్తి వెంకట్రావు, చిరంజీవి రావు, కింతాడ మాజీ సర్పంచ్ బత్తి రమణ,కన్నూరు సూర్య నారాయణ, కింతాడ మాజీ సర్పంచ్ బండారు నరసింహనాయుడు, కొరువాడ సర్పంచ్ సింగంపల్లి నారాయణమూర్తి,ఏ కోడూరు సర్పంచ్ బొడ్డు అక్కు నాయుడు, సింగన్నదోరపాలెం సర్పంచ్ వెలగల పైడం నాయుడు,మేడిచర్ల సర్పంచ్ పూడి నారాయణమూర్తి, పూడి శ్రీను,దొగ్గ అచ్చిం నాయుడు, దొగ్గ ప్రసాద్ (సూర్య వంశీ ),మొల్లి గోవిందు, కె కోటపాడు జనసేన అధ్యక్షులు బాలి బోయిన సంతోష్,కుంచా అంజిబాబు, బిజెపి నాయకులు బండారు సత్యనారాయణ పాత్రులు,కుమార అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ పునర్నిర్మాణ వేడుకలలో

# పాల్గొన్న అభ్యర్థి బూడి



**దేవరాపల్లి, ఏప్రిల్ 5, మేజర్‌న్యూస్:** చీడికాడలో వెలసిన శ్రీశ్రీశ్రీ నూకాలమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ వేడుక ఘనంగా జరిగాయి. ఆలయావరణంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం దేవరాపల్లి మండలం ములకలాపల్లి గ్రామంలో వెలసిన చెల్లయ్యమ్మ పేరంటాలు విగ్రహ ప్రతిష్ట మహోత్సవం కార్యక్రమం డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు పాల్గొన్నారు. ఆలయ కమిటీ వారు అన్న సమారాధన, అమ్మవారికి ధూప నైవేద్యములతో ఘనంగా ఏర్పాట్లు చేసారు. ఈ సందర్భంగా అనకాపల్లి జిల్లా పార్లమెంట్ అభ్యర్థి డిప్యూటీ సీఎం బూడి ముత్యాల పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు చేశార సభ్యులు ఆయనకు ఘనస్వాగతం పలికి సత్కరించారు.

## నూకాలమ్మ ఆలయ పునర్నిర్మాణ

# వేడుకలలో పాల్గొన్న అభ్యర్థి బూడి



**దేవరాపల్లి, ఏప్రిల్ 5, మేజర్‌న్యూస్:** చీడికాడలో వెలసిన శ్రీ నూకాలమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ వేడుక ఘనంగా జరిగాయి. ఆలయావరణంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం దేవరాపల్లి మండలం ములకలాపల్లి గ్రామంలో వెలసిన చెల్లయ్యమ్మ పేరంటాలు విగ్రహ ప్రతిష్ట మహోత్సవం కార్యక్రమం డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు పాల్గొన్నారు. ఆలయ కమిటీ వారు అన్న సమారాధన, అమ్మవారికి ధూప నైవేద్యములతో ఘనంగా ఏర్పాట్లు చేసారు. ఈ సందర్భంగా అనకాపల్లి జిల్లా పార్లమెంట్ అభ్యర్థి డిప్యూటీ సీఎం బూడి ముత్యాల పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు చేశార సభ్యులు ఆయనకు ఘనస్వాగతం పలికి సత్కరించారు.

## ఉపమాక వెంకన్న,ఒడ్డిమెట్ట వినాయకుడిని

# దర్శించుకున్న కాంగ్రెసు పార్టీ అభ్యర్థి తాతారావు



**నక్కపల్లి, ఏప్రిల్ 5, మేజర్‌న్యూస్:** ఉపమాక వెంకన్న, ఒడ్డిమెట్ట వినాయకుడిని పాయకరావుపేట కాంగ్రెసు పార్టీ అభ్యర్థి బోని తాతారావు దర్శించుకున్నారు. శుక్రవారం కాంగ్రెసు పార్టీ డిసిసి వైయస్ ప్రెసిడెంట్ మేడేటి శంకర్ అభ్యర్థి బోని తాతారావు కు కాంగ్రెసు పార్టీ నాయకులను పరిచయం చేసి, దుశ్శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ బోని తాతారావు మాట్లాడుతూ కాంగ్రెస్ కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారని అన్నారు. వైకాపా పాలన పట్ల ప్రజల విసిగిపోయారని కాంగ్రెస్ తోనే రాష్ట్రంలో అభివృద్ధి సాధ్యమని అన్నారు. దీని గుర్తించే అధికార పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి వలసలు పెరుగుతున్నాయన్నారు. పలు గ్రామాల్లో పర్యటించి నాయకులతో మాట్లాడారు. నక్కపల్లి లో బాబు జగ్జీవన్ రావు జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మీసాల సుబ్బన్న, ప్రగడ చక్రం, గుమ్మడి గోవిందు, గోవిందు సింహాద్రి పలువురునాయకులు పాల్గొన్నారు.

## నక్కపల్లి, ఉమమాకలో పేట కూటమి

# అభ్యర్థి అనిత ఎన్నికల ప్రచారం



**నక్కపల్లి, ఏప్రిల్ 5, మేజర్‌న్యూస్:** పాయకరావుపేట నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి వంగలపూడి అనిత నక్కపల్లి,ఉపమాకలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు, శుక్రవారం నక్కపల్లి లో మండల అధ్యక్షులు కొప్పిసెట్టి వెంకటేష్,ఉపమాకలో కొప్పిశెట్టి బుజ్జి ఆధ్వర్యంలో అనిత కు ఘన స్వాగతం పలికారు.ఒక అవకాశం అని చెప్పి వైకాపా నాయకులు ఈ రాష్ట్రాన్ని దోచుకున్నారని, అభివృద్ధి జరగాలంటే చంద్రబాబు,పవన్ కళ్యాణ్, మోదీ కూటమిని ప్రతి ఒక్కరూ మద్దతు పలికి ఈ ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు.చంద్రబాబు ప్రవేశ పెట్ట బోయే సూపర్ సిక్స్ పధకాలుతో ఆడబిడ్డలకు, రైతులకు, చదువుకునే పిల్లల తల్లులకు సంక్షేమ పథకాలు,ఉచితంగా బస్సుప్రయాణం వంటి పధకాలు, రాష్ట్ర అభివృద్ధికి మరింత బాసటగా బాబుతో సాధ్యమ న్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కురందాసు నూకరా జు, పెంకులరాజు,మీగడ సత్తిబాబు,అడ్డూరి లోవరాజు, లక్ష్మణరావు, మెరు గు నాగేశ్వరరావు, శ్రీకాంత్, లాలం కాశీ నాయుడు,తోలేటి శ్రీను,వాసు, పిక్కి కొదండరావు, తాతారావు, కోసూరి శ్రీను,కేవి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబుజగ్జీవన్ రావు జయంతి వేడుకలు



**నక్కపల్లి, ఏప్రిల్ 5, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన నక్కపల్లి, నెల్లిపూడిలో శుక్రవారం బాబూ జగ్జీవన్ రావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాయకరావుపేట వైకాపా అభ్యర్థి, ఎమ్మెల్యే కంబాల జోగు లు, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, వైసీపీ జిల్లా అధ్యక్షు డు బొడ్డేడ ప్రసాద్ జగ్జీవన్ రావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేదల సంక్షేమం కోసం నిరంతరం శ్రమించిన వ్యక్తి బాబూ జగ్జీవన్ రావు అన్నారుఈ కార్యక్రమంలో వైకాపా మండల అధ్యక్షులు శీరం నరసింహమూర్తి,నక్కపల్లి జడ్పీటిసి గోసల కాసులమ్మ,ఎంపిపి రత్నం, సర్పంచ్ జయరత్నకుమారి,వైస్ ఎంపిపి వీసం నానాజీ, నెల్లిపూడి సర్పంచ్ సురేష్ రాజు,కే.శేఖర్ మాష్టర్,యలమంచిలి తాతబాబు,గొర్ల బాబురావు, శ్రీను, సతీష్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలో నూకంబిక ఉత్సవం ఊరేగింపు

## - మాలధారుల ఆధ్వర్యంలో భారీ అన్నసమారాధన
## - భక్తులను ఆకట్టుకున్న సాంప్రదాయ నేల వేషాలు



**అనకాపల్లి, ఏప్రిల్ 5, మేజర్‌న్యూస్:** శ్రీ నూకంబిక అమ్మవారి మాల ధారాల సంఘం వ్యవస్థాపకులు పొలిమేర శ్రీను ఆధ్వర్యంలో కొత్త అమావాస్య జాతర సందర్భంగా శుక్రవారం భారీ అన్న సంబరాలను నిర్వహించారు. అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని రథంపై పట్టణ పురవీధుల్లో గుండా ఊరేగించారు. మాల ధరించిన భక్తులు ఎర్పాటు చేసిన అమ్మవారి ఘటాలు, శూలాలు, పలు సంస్కృత కార్యక్రమాలు, అమ్మవారు అలంకరణలతో నృత్యాలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. అమ్మవారి నామస్మరంతో ఊరేగింపు ఘనంగా జరిగింది. శ్రీ నూకాంబిక అమ్మవారి ఉత్సవ విగ్రహానికి ఆలయ సహాయ కమిషనర్ బండారి ప్రసాద్, జిల్లా ఖోఖో సంఘం అధ్యక్షులు దాడి జయవీర్ ప్రత్యేక పూజలు చేసి ఊరేగింపులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాలధారణ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# రాములు వారిని దర్శించుకున్న జోగులు



**నక్కపల్లి, ఏప్రిల్ 5, మేజర్‌న్యూస్:** పాయకరావుపేట నియోజకవర్గ వైకాపా అభ్యర్థి కంబాల జోగులు బంగారమ్మపేట రామాలయం ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఆయన శ్రీరాముడిని దర్శించుకున్నారు.శుక్రవారం బంగారమ్మపేట సర్పంచ్ దంపతులు గోసల నర్సమ్మ,రమణ లు రామాలయాన్ని ప్రారంభించారు. జోగులు వెంట రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, వైకాపా మండల అధ్యక్షులు నరసింహమూర్తి, జడ్పీటిసి కాసులమ్మ, సొసైటీ అధ్యక్షులు కొవిరి రమణ, కొండబాబు, కోవిరు సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

## బాబూ జగ్జీవన్ రామ్‌కు ఈపిడిసిఎల్ నివాళి



విశాఖపట్నం, ఏప్రిల్ 5,మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థలో బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను సంస్థ సిబ్బంది ఘనంగా నిర్వహించారు. ఏపీఈపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయ ఆవరణలో శుక్రవారం ఉదయం జరిగిన కార్యక్రమంలో బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి సంస్థ ఆపరేషన్స్ డైరెక్టర్ సి శ్రీనివాసమూర్తి, కార్పొరేట్ కార్యాలయ సిబ్బంది పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సంస్థ చీఫ్ జనరల్ మేనేజర్లు ఎం రామకృష్ణ, ఓ సింహాద్రి, జె శ్రీనివాసరావు, బి రామచంద్రప్రసాద్, ఎస్ మసిలమణి, కార్పొరేట్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# బాబూజగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసిన జీవీఎంసీ కమిషనర్

విశాఖపట్నం, ఏప్రిల్ 5 మేజర్‌న్యూస్: : బాబూ జగ్జీవన్ రామ్ ఈ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని , వారు అందరికీ స్ఫూర్తి ప్రదాతని ,ఆదర్శనీయులని జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా శుక్రవారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో జీవీఎంసీ అదనపు కమిషనర్ కె.ఎస్. విశ్వనాథన్ తో కలిసి బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలను సమర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ 1908 సంవత్సరంలో ఏప్రిల్ 5వ తేదీన జన్మించారని,బీహార్ రాష్ట్రంలో వెనుకబడిన వర్గాలనుంచి వచ్చిన ఆయన స్వాతంత్ర్య సమర యోధులు, సంఘ సంస్కర్త. రాజకీయవేత్త గా జగ్జీవన్ రాం పేరును గాంచారన్నారు . అతను బాబూజీగా ప్రసిద్ధులై ,భారత పార్లమెంటులో నలభై ఏళ్ళపాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉపప్రధానిగా వ్యవహరించారన్నారు. 1935లో అంటరాని వారికి సమానత్వం కోసం అంకితమైన" ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ "అనే సంస్థను స్థాపించడంలో అతను కీలక పాత్ర పోషించారన్నారు..1937లో బీహార్ శాసనసభకు ఎన్నికై, ఆ తర్వాత గ్రామీణ కార్మిక ఉద్యమాన్ని నిర్వహించారన్నారు .1946లో బాబూజీ ,జవహర్‌లాల్ నెహ్రూ తాత్కాలిక ప్రభుత్వంలో అతి పిన్న వయస్సులో మంత్రిగా బాధ్యతలు చేపట్టారన్నారు. ఈ



దేశానికి బాబూ జగ్జీవన్ రామ్ చేసిన సేవలు చిరస్మరణీయమని , అందరకు ఆదర్శప్రాయమన్నారు. అంతటి మహనీయుని జయంతిని ఈరోజు జరుపుకుంటూ , జీవీఎంసీ కార్యాలయంలో వారి చిత్రపటానికి పూలమాలను సమర్పించి ఘన నివాళులను అర్పించడం జరిగిందని కమిషనర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్లు డాక్టర్ వై. శ్రీనివాసరావు, డాక్టర్ వి. సన్యాసిరావు, ఎస్ .ఎస్. వర్మ, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్ , ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ ఇ.వాసుదేవ రెడ్డి, సెక్రటరి పి. నల్లనయ్య, పిడి-యుసిడి కె.వి .పాపునాయుడు, డి.ఇ.ఇ. సత్యనారాయణ, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పి.పద్మజ, ఇతర అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు

# అల్లాను అభ్యర్థించిన "గణేష్"

**- ఫ్యాను కి ఓటు వేయాలని 39 వార్డు అంబుసరంగ్ మసీద్ లో వాసుపల్లి ప్రచారం...**

**- దక్షిణ మసీదులు ఆధునీకరణ, సమస్యలకు శాశ్వత పరిష్కారం**



విశాఖపట్నం, ఏప్రిల్ 5 మేజర్‌న్యూస్: జీఎంసి 39వార్డు కోట వీధి హాజీ అంబుసరంగ్ మసీద్ వద్ద దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి గణేష్ కుమార్ ఎన్నికల ప్రచారం చేశారు. శుక్రవారం మధ్యాహ్నం ఒంటిగంటకు నమాజ్ అనంతరం వందలాదిమంది ముస్లిం సోదరులను ఆప్యాయంగా పలకరిస్తూ ఫ్యాన్ గుర్తుకు ఓటెయ్యాలని అభ్యర్థించారు. ముస్లింల సమస్యల పరిష్కరించడంలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ముందుంటారన్నారు. దక్షిణ నియోజకవర్గం లో మసీదు నిర్మాణం, స్థల కేటాయింపులు, అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామన్నారు. భవిష్యత్తులో దక్షిణ నియోజకవర్గంలో అత్యధికంగా ఉన్న ముస్లింలందరకు అండగా ఉంటామని, ఏ సమస్య అయినా కాల్ చేస్తే మీ గడప వద్ద ఉంటానని వాసుపల్లి గణేష్ కుమార్ తెలిపారు. పెండింగ్లో ఉన్న సమస్యలకు అల్లా సాక్షి గా కూడా నూటికి నూరు శాతం శాశ్వత పరిష్కారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 39 వ వార్డు వైసిపి ఇన్చార్జి కొల్లి సింహాచలం, నియోజక వర్గ మైనార్టీ అధ్యక్షులు ముజీబ్ ఖాన్, డాక్టర్ జహీర్ అహ్మద్, హాజీ అంబుసరంగ్ మసీద్ ప్రతినిధులు, వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# డాక్టర్ బాబు జగజీవన్ రామ్ సేవలు స్ఫూర్తిదాయకం



విశాఖపట్నం, ఏప్రిల్ 5 మేజర్‌న్యూస్అణగారిన వర్గాల పెన్నిధి పరిపాలనా దక్షుడు మాజీ ప్రధాని డాక్టర్ బాబు జగజీవన్ రామ్ అని రాజ్యసభ సభ్యులు గొల్ల బాబురావు పేర్కొన్నారు.భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగజీవన్ రామ్ జయంతి వేడుకలు ఎండాడ లా కాలేజీ రోడ్ లో గల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు కోలా గురువులు ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా జరిగాయి. ముందుగా జగజీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ బీహార్ రాష్ట్రంలో ఆరాపట్నానికి దగ్గరగా ఉన్న సాంద్రీ గ్రామంలో బసంతి దేవి, శోభిరామ్ లకు 1908 ఏప్రిల్ 5 న జగజీవన్ రామ్ జన్మించారని తెలిపారు. కులవివక్షులపై బాబూజీ తిరుగుబాటు బావుట ఎగురవేశారని అగ్రశ్రేణి నాయకులకు సైతం స్ఫూర్తినిచ్చి ఆదర్శ వ్యక్తిగా చరిత్రలో నిలిచారని తెలిపారు. బీహార్ శాసనమండలికి నామినేట్ అయి, బీహార్ శాసనసభ్యులుగాను, అనంతరం నెహ్రూ ప్రభుత్వంలో కేంద్ర కార్మిక శాఖ మంత్రిగా, ఉప ప్రధానిగా, మూడు దశాబ్దాల కాలం కేంద్రమంత్రిగా ఎన్నో శాఖలకు ఆయన నాయకత్వం వహించారని గుర్తు చేశారు.వైసిపి విశాఖ జిల్లా ఎస్సి విభాగం బోని శివరామకృష్ణ నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమంలో నగర మేయర్ హరి వెంకట కుమారి, శాసనమండలి సభ్యురాలు వరుదు కళ్యాణి, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి రెడ్డి, వి ఎం ఆర్ డి ఏ చైర్మన్ సనపల చంద్రమౌళి, మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ పరిశీలకులు చింతలపూడి వెంకటరామయ్య, పీలా ఉమారాణి, పార్టీ నాయకులు వంకాయల మారుతీ ప్రసాద్, కే రామన్న పాత్రుడు, అల్లంపల్లి రాజబాబు, అప్పన్న, వానపల్లి ఈశ్వరరావు, దాసరి రమేష్, మంచా మల్లేశ్వరి,పిల్ల సుజాత సత్యనారాయణ, దేవరకొండ మార్కండేయలు (మహమ్మద్ ఇబ్రహీం) డేవిడ్, వై స్వర్ణ మణి తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల వారికి వైసీపీ ప్రభుత్వం అండగా ఉంటుంది

**ఎన్నికల ప్రచారంలో పశ్చిమ నియోజకవర్గం వైసీపీ అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్**



విశాఖపట్నం, ఏప్రిల్ 5 మేజర్‌న్యూస్: వైసీపీ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకి అండగా ఉంటుందని పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ అన్నారు. మరోసారి వైసీపీకి పట్టం కడితే, జనాలకి మరింత మేలు జరుగుతుందని అన్నారు. శుక్రవారం సాయంత్రం 52వ వార్డులో డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ తో కలిసి శాంతినగర్ కాలనీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గడప గడపకు వెళ్లి ఓటు ను అభ్యర్థించారు. పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే గా ఒక్కసారి అవకాశం కల్పించాలని కోరారు. ఇప్పటికే నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు వైసీపీ ప్రభుత్వం చేసిందని, ఎమ్మెల్యే గా గెలిపిస్తే, మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం 61 వ వార్డు పరిధి పల్లె వీధిలో అగ్నికుల క్షత్రియలతో ఆత్మీయ సమావేశమయ్యారు. ఆ ప్రాంతానికి చెందిన క్షత్రియులందరూ ఆడారికి సంపూర్ణ మద్దతు తెలిపారు. ఎమ్మెల్యే గా గెలిపించుకుంటామని క్షత్రియ నేతలు హామీ ఇచ్చారు. క్షత్రియ కులస్తుల నుంచి సమస్యలు తెలుసుకున్న ఆడారి పరిస్కారం చూపిస్తామని భరోసా ఇచ్చారు. వైసీపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలు చూసి ఓటు వేయాలని సూచించారు. కోవిడ్ సమయంలో ప్రజలకు అండగా నిలిచామని గుర్తు చేసారు. అన్ని వర్గాల ప్రజలకు లబ్ది చేకూరె కార్యక్రమాలు చేసిన వైసీపీకి ఓటు వేసి విజయం చేకూర్చాలని విజ్ఞప్తి చేసారు.

మల్కాపురంలో ముస్లింసోదరులతో భేటీ :

మల్కాపురంలో ముస్లిం సహోదరులతో ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ కాసేపు ముచటించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ ఎన్నికల్లో అమూల్యమైన ఓటు వేసి, ఎమ్మెల్యే గా గెలిపించాలని విజ్ఞప్తి చేసారు. దీనికి ముస్లిం నేతల నుంచి సానుకూలంగా స్పందించారు

## పశ్చిమ వైసీపీ కార్యాలయంలో... ఘనంగా బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



విశాఖపట్నం, ఏప్రిల్ 5 మేజర్‌న్యూస్: స్వాతంత్ర్య సమర యోధుడు, సంఘ సంస్కర్త. రాజకీయవేత్త బాబూ జగ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమం పశ్చిమ నియోజకవర్గం వైసీపీ కార్యాలయంలో జరిగింది. కార్యాలయ ఓ ఎస్ డి కే వీ రామకృష్ణ జగ్గీ వన్ రామ్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ బాబూ జగ్జీవన్ బీహార్లోని వెనుకబడిన వర్గాల నుంచి వచ్చారని, భారత పార్లమెంటులో నలభై ఏళ్ళపాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉపప్రధానిగా వ్యవహరించారన్నారు. 1935లో అంటరాని వారికి సమానత్వం కోసం అంకితమైన ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ అనే సంస్థను స్థాపించడంలో అతను కీలక పాత్ర పోషించారన్నారు.1937లో బీహార్ శాసనసభకు ఎన్నికయ్యారని, ఆ తర్వాత గ్రామీణ కార్మిక ఉద్యమాన్ని నిర్వహించారని వివరించారు.

# కార్ టి సెల్ కాన్సర్ వైద్యంలో అపోలో సక్సేస్



ఆరిలోవ, ఏప్రిల్ 5 మేజర్‌న్యూస్: క్యాన్సర్ వ్యాధిని అతి సమర్ధవంతంగాపారద్రోలఃడానికి అందుబాటులోకి వచ్చిన కార్ టి సెల్ థెరపీ వైద్యం ఆరిలోవ అపోలో హాస్పిటల్ లో మహిళకు ఈ చికిత్స అందించి విజయం సాధించింది. ఈ సందర్భంగా హాస్పిటల్ లో శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించి క్యాన్సర్ వ్యాధి నిపుణులు వివరాలను వెల్లడించారు. అరుదైన లింఫోమా క్యాన్సర్ తో బాధపడుతున్న విజయనగరం జిల్లాకు చెందిన లలిత కుమారి కి ఈ ఆధునిక వైద్యం అందించిఅపోలో వైద్యులు ప్రాణాలు కాపాడారు. ఈ తరహా వ్యాధికి ఈ చికిత్స అందించి క్యాన్సర్ నుంచి బయటపడిన మహిళ మనదేశంలో ఈసాన్య రాష్ట్రాలకు చెందిన మొదటి మహిళ కావడం విశేషం.ఈ క్రొత్త కార్ టి సెల్ థేరఫీ గురించి వైద్యులు వివరించారు.మానవ శరీరంలో ఉన్న టీసెల్సును సేకరించి ప్రయోగశాలలో మెడికల్ ఇంజనీరింగ్ నైపుణ్యంతో క్యాన్సర్ ను పారుద్రోలే విధంగా ఈ కణాలలో కొత్త మార్పులను తెచ్చి శరీరంలో ఈ కణాల మరలా ప్రవేశింప చేస్తామన్నారు. ఈ నూతన టీ సెల్ల్ ఉపరితలంపైప్రోటీన్ అనగా కార్ ( చిమీరిక్ యాంటిజెన్ రిసిప్టర్స్) జత చేయడం జరుగుతుందన్నారు. ఈ మార్పు చెందినకార్ - టీ సెల్స్ శరీరంలో ఉన్న క్యాన్సర్ కళాలను నశింప చేయడంలో ప్రముఖ పాత్ర వహిస్తుందన్నారు.ఈ సమావేశంలో కాన్సర్ వైద్యనిపుణులు డాక్టర్ రాకేష్ రెడ్డి,డాక్టర్ ప్రదీప్ ,డాక్టర్ వేణి ప్రసన్న,సి ఒ ఒ రామచంద్ర పాల్లొన్నారు.ప్రాణాపాయ రోగి లలితా కుమారి తాను ఈ వైద్యం వల్ల ప్రాణాపాయ స్థితి నుండి బయిటపడ్డానన్నారు.

# ఘనంగా బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

శ్రీకాకుళం, ఏప్రిల్ 5, మేజర్‌న్యూస్: రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం శ్రీకాకుళం ప్రాంగణం జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమర యోధులు, మాజీ ప్రధాని బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ప్రొఫెసర్. కె.వి.జి.డి బాలాజీ పాల్గొని వారి సేవలు దేశానికి ఆదర్శప్రాయమని, విద్యార్థులు మహనీయులను స్మరించుకొని దేశసేవలో భాగస్వామ్యం కావాలని ఆకాంక్షించారు. అదే విధంగా ఓఎస్డీ సుధాకర్ బాబు మాట్లాడుతూ బాబు జగజ్జీవన్ రామ్ లాంటి మహనీయుల స్ఫూర్తితో వాలంటీర్లు ఎన్నో కార్యక్రమాలు చేయాలని కొనియాడారు. పరిపాలన అధికారి ముని రామకృష్ణ మాట్లాడుతూ దేశ ఉప ప్రధానిగా ఆయన సేవల శ్లాఘనీయమైనవనీ ప్రశంసించారు. కార్యక్రమంలో డీన్ మోహన్ కృష్ణ చౌదరి,ఫైనాన్స్ ఆఫీసర్ ఆసిరి నాయుడు,వెల్ఫేర్ డీన్ గేదెల రవి,



ఎన్.ఎస్.ఎస్ కో ఆర్డినేటర్ డా.పెద్దింటి ముకుందరావు ప్రోగ్రాం ఆఫీసర్లు యూనిట్ 1,డా.వావిలపల్లి సింహాచలం, యూనిట్ 2 డా.బి.శ్రీధర్, డా. రాకోటి శ్రీనివాసరావు, వాలంటీర్లు పాల్గొన్నారు.

### టీ షర్టు కోసం ఘర్షణ..

# తమ్ముడు చేతిలో అన్న హతం

సంతబొమ్మాళి, ఏప్రిల్ 5, మేజర్‌న్యూస్: టీ షర్ట్ కోసం జరిగిన ఘర్షణలో తమ్ముడు చేతిలో అన్న హతం అయిన విషాద సంఘటన ఇది. శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలం కాకరాపల్లికి చెందిన రమేష్ (31), సురేష్ (25) ఇద్దరూ అన్నదమ్ములు. గురువారం రాత్రి రమేష్ టీ షర్ట్ సురేష్ ధరించాడు. దీంతో వారి మధ్య జరిగిన వాగ్వాదం ఘర్షణకు దారి తీసింది. ఈ క్రమంలో అన్న రమేష్ ను తమ్ముడు సురేష్ నెట్టివేయ దంతో తలకు రాయి తగిలింది. తీవ్ర గాయం కావడంతో స్థానికులు శ్రీకాకుళంలోని ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శు క్రవారం ఉదయం రమేష్ మృతిచెందినట్లు సంతబొమ్మాళి ఎస్సై సిద్ధార్థ తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని ఎస్సై చెప్పారు.

# జోరుగా దువ్వాడ ఎన్నికల ప్రచారం

సంతబొమ్మాళి, ఏప్రిల్ 5, మేజర్‌న్యూస్: సంతబొమ్మాళి మండలం మేఘవరం పంచాయతీ లో గడప గడపకు ఎన్నికల ప్రచారాన్ని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్ శుక్రవారం జోరుగా ప్రచారం నిర్వహించారు. రాబోవు ఎన్నికల్లో రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న తనకు దువ్వాడ ఎంపీ అభ్యర్థి గా పోటీ చేస్తున్న పేరాడ తిలక్ ను గెలిపించాలి అని కోరారు. గడపకు వెళ్ళి గడపగడపకు వెళ్లి సంక్షేమ ప్రభుత్వానికి మళ్లీ ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. తమ పార్టీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ప్రజల్లో ఉన్న అపూర్వ ఆదరణ ను చూసి ఈ సందర్భంగా ఆయన పులకించిపోయారు. ప్రజాహితం కోరుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను దువ్వాడ వివరించారు. పార్టీలకు, మతాలకు,కులాలకు అతీతంగా అర్హత ప్రామాణి కంగా సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత వైసిపి సర్కార్ కే దక్కిందని దువ్వాడ అన్నారు. ప్రతి గ్రామంలోనూ మౌలిక వసతులు పూర్తిస్థాయిలో కల్పించి, గ్రామాల రూపు రేఖలు మార్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి దక్కిందన్నారు. రామ రాజ్యాన్ని తలపించే అద్భుతమైన పరిపాలన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో సాకారం అయిందన్నారు. ఈ కార్యక్రమం లో జెడ్. పి .టి .సి.పాల వసంత రెడ్డి, పి.



ఏ.సి.ఎస్.చైర్మన్ కెల్లి జగన్నాయకులు,ఎంపీపీ ఎం.రాజేశ్వరి, వైస్ ఎంపీపీ ప్రతినిధి నక్క భీమా రావు,వైసీపీ మండల పార్టీ అధ్యక్షుడు కోత సతీష్,మేఘవరం పంచాయతీ సర్పంచ్ పరపటి సునీత రెడ్డి,మరు వాడ వైసీపీ ఇన్చార్జి గంట ఈశ్వర రావు,ఎంపిటిసి ఎస్.రాజారావు,వైసీపీ నాయకులు దుక్క భూషణ్ రెడ్డి, నక్కిట్ల నరేష్, సిరిగిడి రాము,పీరుపల్లి రాజశేఖర్,బుడ్డా మోహన్ రెడ్డి, మార్పు నాగభూషణ రావు ,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# అమ్మకు మరో సారి అవకాశం ఇవ్వండి



కొత్తూరు, ఏప్రిల్ 5, మేజర్‌న్యూస్: పాతపట్నం ఎమ్మెల్యే గా అమ్మకు మరోసారి అవకాశం ఇవ్వాలని ఎమ్మెల్యే రెడ్డి శాంతి తనయుడు ఓం శ్రీకృష్ణ కర్లెమ్మ పంచాయితీ యన్ యన్ కాలనీ వాసులకు విజ్ఞప్తి చేశారు. మండలంలోని కొత్తూరు పంచాయితీ కొత్త కొత్తూరు, యన్ యన్ కాలనీ లో శుక్రవారం సాయంత్రం ఓం శ్రీకృష్ణ పర్యటన చేశారు. పలువురు కాలనీ వాసులు స్థానిక సమస్యలు తో పాటు వ్యక్తి గత సమస్యలు ఆయన దృష్టికి తీసుకొని వెళ్లారు. కొత్త కొత్తూరు, యన్ యన్ కాలనీ లో ఇంటింట ప్రచారం చేశారు.పాతపట్నం నియోజకవర్గం అభివృద్ధి కి మా అమ్మకు మరోసారి శాసన సభకు పంపించాలని కోరారు. ప్రచారం ఆయన వెంట కొత్తూరు కోపరేటివ్ సొసైటీ చైర్మన్ చింతాడ సూర్య నారాయణ, బూర్లె శ్రీనివాసరావు, గంధవరపు నాగేంద్ర, తీర్లంగి కృష్ణమోహన్, యల్ తిరుపతిరావు పంకజ దాసు, సారిపల్లి ప్రసాదరావు, పంకజదాస్ వి లక్ష్మీనారాయణ, మెట్టూరు బిట్ 2సర్పంచ్ యర్లంకి ధర్మారావు ఆగతముడి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారుడి కుటుంబాన్ని ఆదుకున్న హెల్పింగ్ హ్యాండ్స్

### రూ19వేల ఆర్థిక సాయం అందజేత

గొలుగొండ, ఏప్రిల్ 5, మేజర్‌న్యూస్: ఇటీవల గొలుగొండ మండల సమీపంలోని తాండవ జలాశయంలో బోటు మునిగి మృతి చెందిన పొగచెట్లపాలెం గ్రామానికి చెందిన మత్స్యకారుడు గరగల అప్పారావు కుటుంబానికి హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా హెల్పింగ్ హ్యాండ్స్ అధ్యక్షులు టి.మల్లేష్ మాట్లాడుతూ భార్య, ముగ్గురు ఆడపిల్లలతో చేపల వేటకు వెళ్లి వచ్చే అరకొర డబ్బులతో కుటుంబాన్ని పోషించుకునే వ్యక్తి అకస్మాత్తుగా పడవ బోల్తా పడి చనిపోయిన విషయాన్ని సామాజిక మాధ్యమాల ద్వారా తెలుసుకొని హెల్పింగ్ హ్యాండ్స్ తరపున ఎంతో కొంత సహాయం చేయాలనే ఆలోచనతో హెల్పింగ్స్ హ్యాండ్స్ సభ్యులు, దాతల సహకారంతో రూ.15వేలు సేకరించామని, అలాగే కొంటా



బాలకృష్ణ, వరలక్ష్మి దంపతులు వారి స్నేహితులు రూ.4వేలు అందించగా మొత్తం రూ.19వేలను అందించామన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు సన్యాసిరావు, చిట్టయ్య, రామరాజు, సూరరాజు, తిరుపతిబాబు, హరిదేవ్, లక్ష్మణ్, కొంటా బాలకృష్ణ, రాజేష్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

### తహశీల్దార్ కార్యాలయంలో

# బాబు జగ్జీవన్ రామ్ జయంతి



గొలుగొండ, ఏప్రిల్ 5, మేజర్‌న్యూస్: గొలుగొండ తహశీల్దార్ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ ప్రభాకర్ రాజు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు. ఈ కార్యక్రమంలో డిటి భరత్, వీఆర్వోలు, విఆర్ఎలు పాల్గొన్నారు.

# బాబు జగజ్జీవన్ రామ్‌కు నివాళులు అర్పించిన నాయకులు

గొలుగొండ, ఏప్రిల్ 5, మేజర్‌న్యూస్: గొలుగొండ మండలం మేజర్ పంచాయతీ అయినా ఏఎల్ పురం గ్రామంలో స్వతంత్ర సమరయోధులు భారత మాజీ ప్రధాని బాబు జగజ్జీవన్ రామ్ 117వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి చిటికెల తారక వేణుగోపాల్, నర్సీపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ చిటికెల భాస్కర్ నాయుడు, అనకాపల్లి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మేజర్ పంచాయతీ ఏ ఎల్ పురం సర్పంచ్ లోచల సుజాత బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ దేశానికి చేసిన సేవలను గుర్తు చేశారు. బాబు జగజ్జీవన్ రామ్ అడుగుజాడల్లో అందరూ నడవాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో గజ్జలపు సత్యనారాయణ కుందూరు శివ కుందూరు అప్పారావు జగ్జీవన్ రామ్ యూత్ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# ఘనంగా బాబూ జగ్జీవన్ రామ్ జయంతి



మాకవరపాలెం, ఏప్రిల్ 5, మేజర్‌న్యూస్: మండలంలోని కొండల అగ్రహారంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శుక్రవారం స్థానిక దళిత వాడా లో ఉన్న జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ కన్వీనర్ బిక్కవోలు ప్రసాద్ మాట్లాడుతూ.. బడుగుల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు ఎనలేనివన్నారు. కార్యక్రమంలో స్థానికులు పాల్గొన్నారు.

# రమణమూర్తి గెలుపుకు మేము సిద్ధం

## ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాలు మద్దతు ప్రకటన



**నరసన్నపేట, ఏప్రిల్ 5, మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికలలో టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి బగ్గు రమణమూర్తి కి మద్దతు తెలిపేందుకు వివిధ కుల సంఘ ప్రతినిధులు కత్తిరివానిపేట క్యాంప్ కార్యాలయమునకు చేరుకొని మద్దతు ప్రకటించారు. ఎంఆర్పీఎస్ ఎం ఎస్ పి అనుబంధ సంఘాల ప్రతినిధులు నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు లోపింటి తేజేశ్వరరావు , ఎం ఎస్ పి జిల్లా ఇంఛార్జి దాసరి తిరుమలరావు, ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి కంటిపాక హిమశేఖర్ వివిధ కుల సంఘ ప్రతినిధులు నాయకులు నత్తల రవి, రాణా శ్రీనివాసరావు ,కూరమాన కృష్ణ ఉమ్మడి అభ్యర్థి రమణమూర్తి అభ్యర్థిత్వానికి పూర్తి మద్దతు తెలియజేస్తూ మా కుల సంఘాల సభ్యులు రేపటి నుంచి ఎన్నికల ప్రచారంలో కార్యోన్ముఖులమై రమణమూర్తి గెలుపు కోసం శ్రమించేందుకు ముందుకు వస్తున్నట్లు ప్రకటించారు. అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు మా వంతు కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు.

## యల్ యన్ పేటలో

# 11మంది వాలంటీర్లు గుడ్ బై



**కొత్తూరు, ఏప్రిల్ 5, మేజర్‌న్యూస్:** పాతపట్నం నియోజకవర్గం యల్ యన్ పేట మండలంలో పదకొండు మంది వాలంటీర్లు శుక్రవారం రాజీనామా చేశారు.రాజీనామా పత్రాలను పంచాయితీ కార్యదర్శి జయమోహన్ పాడీకి అందజేశారు. మిరియపు పల్లి, ధనుకువాడ పంచాయితీలకు చెందిన వారు. ఈ రాజీనామా పత్రాలు స్థానిక యంపిడిఓ ఆమోదించాల్సి ఉంది. ఇటీవల గొట్టిపల్లి పంచాయితీలో ఆరుగురు వాలంటీర్లు రాజీనామా చేసిన సంగతి విదితమే.మండలంలో రాజీనామా చేసిన వాలంటీర్లు సంఖ్య పదిహేడుకు చేరుకొంది. తాము నిస్వార్థం గా పనిచేస్తున్న కొంతమంది రాజకీయ పార్టీ నేతలు మాపై తప్పుడు ఆరోపణలు చేస్తున్న వారికి త్రిప్పి కొట్టేందుకు రాజీనామా చెసినట్లు వారు వెల్లడించారు.

# ఎన్నికలు సమీపిస్తున్న కొలది జగన్‌కు వెన్నులో ఒణుకు మొదలైంది

## మాజీ మంత్రి కోండ్రు



**వంగర, ఏప్రిల్ 5, మేజర్‌న్యూస్:** ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ జగన్ కు ఒణుకు మొదలైందనీ తేదేపా రాజాం ఎమ్మెల్యే అభ్యర్థి కోండ్రుమురళీ అన్నారు.శుక్రవారం నాడు ఆయన మాజీ ఏఎంసీ మాజీ చైర్మెన్, మాజీ ఎంపీపీ,పైల .వెంకటరమణ ఇంటికి వెల్లారు.ఆయన అనుచర గనంతో కొంత సేపు చర్చలు జరిపినట్లు తెలిసింది.అనంతరం తలగాం గ్రామంలో కోండ్రు మురళీ మోహన్,పైలవెంకట రమణలు ఎన్నికల ప్రచారంలో ఓటర్లను కలిశారు.రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వ అరాచక,అక్రమ,తదితర వాటిపై ఓటర్లకు వివరిస్తూ,జగన్ రెడ్డి చేసిన అక్రమ పాలన తదితర వాటిని వివరించారు.ఎన్నికల సమీపిస్తున్న నేపథ్యంలో జగన్ మోహన్ రెడ్డి కి వెన్నులో ఒణుకు మొదలైందని కోండ్రు మురళీ అన్నారు.రాష్ట్ర ప్రజలను మోసం చేసినందు నే ఈ ఎన్నికల్లో ఇంటికి వెళ్ళటం తప్పదన్నారు. చంద్రబాబు రూపకల్పన చేసిన సూపర్ సిక్స్,బీసీ డిక్లరేషన్ లపై ప్రజలకు వివరించారు. ప్రజల ఆశీర్వాదం తీసుకొని ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. తెలుగు దేశం పార్టీ బీసీల అభ్యున్నతికి అధిక ప్రాధాన్యమిచ్చిందన్నారు. జగన్ రెడ్డి పాలనలో బిసీలపై దాడులు, దౌర్జన్యాలు తీవ్రమయ్యాయని ధ్వజమెత్తారు. జగన్ పాలనలో బీసీలు బిక్కు బిక్కు మంటూ బ్రతికే పరిస్థితి తీసుకొచ్చారన్నారు.ఇలాంటి దుర్మార్గపు పాలన వల్ల జగన్ కుఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ వెన్నులో వణుకు మొదలైందన్నారు. జగన్ రెడ్డి పాలనలో సామాజిక న్యాయం కరువైందన్నారు. అంబేద్కర్ ఆశయాల మేరకు బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచింది తెలుగుదేశం పార్టీ మాత్రమేనన్నారు. బీసీల సాధికారత తెలుగుదేశం పార్టీతో మాత్రమే సాధ్యం అని అన్నారు.సీఎం జగన్ బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ ,స్టడీ సర్కిల్స్, స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాలు, విదేశీ విద్య లాంటి పథకాలు రద్దు చేసి విద్యార్థులను చదువులకు దూరం చేశారని మండి పడ్డారు.జగన్ రెడ్డి హయాంలో అత్యధి కంగా నష్టపోయింది బీసీలు మాత్రమేనన్నారు. బీసీలు ఆక్రందనలు పెడుతుంటే జగన్ పైశాచిక ఆనందాన్ని పొందుతున్నారనీ,బీసీలు ఆక్రందనలు విని పరవశించే జగన్ కి అధికారంలో ఉండే అర్హతలేదున్నారు. ఓటర్లకు వివరిస్తూ ప్రజల ఆశీర్వాదం తీసుకున్నారు.రాష్ట్రంలో అధిక ధరలు, పన్నులు, ఛార్జీలు, మోత,అప్పుల బాదుడుతో ఒక్కో కుటుంబంపై ప్రభుత్వం రూ.8 లక్షల భారం మోపారని ధ్వజమెత్తారు.సీఎం జగన్ మోహన్ రెడ్డి 10రూపాయలు ఇచ్చి వంద దోచుకొంటున్నాడన్నారు. డ్రైవర్ లకు రూ.10 వేలు ఇచ్చి పెట్రోల్, డీజిల్, పోలిస్ జరిమానాలు, గ్రీన్ టాక్స్, మద్యం రేట్లు పెంచి లక్ష కొట్టేస్తూ మోసం చేస్తున్నాడని అన్నారు.కాంట్రాక్టు ఉద్యోగులందరికీ రెగ్యులరైజ్ చేస్తానన్న హామీపై మాట తప్పారన్నారు.సి.పి.ఎస్ రద్దుపై మాట తప్పారని మండి పడ్డారు.ఎంతమంది పిల్లలున్నా అమ్మ ఒడి ఇస్తానన్న హామీపై మాట తప్పారని,అన్న క్యాంటీన్లు కొనసాగి స్తామన్న హామీపై మాట తప్పారని,రైతు భరోసా రూ.13,500 ఇస్తానని దాన్ని రూ.7,500 లకే కుదించారన్నానీ ధ్వజమెత్తారు.ఈ కార్యక్రమంలో మాజీ ఏ ఎంసీ చైర్మెన్ పైలవెంకట రమణ, పిన్నింటి మోహన్ రావు,లచ్చుభుక్త కృష్ణ మూర్తి, బెజ్జిపురపు త్రినాథ,బెజ్జిపురపు రవి,మజ్జి గణపతి, లెంకసింహాలు,అప్పలనాయుడు,తదితర నియోజకవర్గం నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## సమస్యాత్మక గ్రామాల్లో

# ఆర్మిడ్ ఫోర్స్ ఫ్లాగ్ మార్చ్



**వంగర, ఏప్రిల్ 5, మేజర్‌న్యూస్:** వంగర మండలాల్లో గల సమస్యాత్మక అత్యంత సమస్యాత్మక గ్రామాల్లో సెంట్రల్ పోలీస్ ఫోర్స్ ఫ్లాగ్ మార్చి నిర్వహించారు. గురువారం నాడు వంగర మండలంలో భాగెమ్మ పేట, శ్రీహరిపురం, ఆర్ ఆర్ కాలనీ గ్రామాల్లో సెంట్రల్ ఆర్మిడ్ పోలీస్ ఫోర్స్ ఫ్లాగ్ మార్చి జరిపించారు.అనంతరం ట్రైనీ డీ ఎస్ పీ మహేంద్ర, రాజాం రూరల్ సీఐ శ్రీనివాసరావులు సమస్యాత్మక,అతిసమస్యాత్మక గ్రామాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వేయడానికి ఎటువంటి ఆటంకం లేకుండా చర్యలు తీసుకొంటామని అక్కడ గ్రామాల్లో ఓటర్లకు, పెద్దలకు వివరించారు. ఏమైన అసాంఘిక శక్తులు ఎటువంటి అల్లర్లు చేయకుండా నిరోధించడానికి సమస్యాత్మక అత్యంత సమస్యాత్మక గ్రామాల్లో ఫ్లాగ్ మార్చ్ చేయడం జరుగిందన్నారు. గ్రామాల్లో ప్రధాన తదితర వీదుల్లో ఫ్లాగ్‌మార్చి జరిపారు. ఈ ఫ్లాగ్ మార్చ్ లో ట్రైనీ డీఎస్పీ మహేంద్ర, సిఐ శ్రీనివాస్, వంగర, రేగిడి ఎస్ ఐలు జనార్ధనరావు,శ్రీనివాసరావు సెంట్రల్ ఆర్మిడ్ పోలీసులు పాల్గొన్నారు.

# గోపాలపురం ఇసుక ర్యాంపు సీజ్



**పాలకొండ, ఏప్రిల్ 5, మేజర్‌న్యూస్:** మండలంలోని గోపాలపురం లో ఆక్రమంగా నిర్వహిస్తున్న ఇసుక ర్యాంపు ను శుక్రవారం రెవెన్యూ అధికారులు సీజ్ చేశారు. గోపాలపురం గ్రామం నాగావళి నది రేవు నుంచి అక్రమంగా యిసుక తరలిస్తున్న లారీలను గ్రామస్తులు అడ్డుకున్నారు. కొద్ది రోజుల క్రితం ఈ అక్రమ ఇసుక ర్యాంపు పై అధికారులకు గ్రామస్తులు పిర్యాదు చేశారు. గ్రామస్తుల ఫిర్యాదుతో నాగావళి నది రేవు వద్దకు తాసిల్దార్, పోలీస్ సిబ్బంది చేరుకొని తక్షణమే ఇసుక అక్రమ రవాణా నిలిపివేయాలని ర్యాంపు లో ఉన్న వారికి అధికారులు తెలియజేశారు. కొద్ది రోజులు వరకు ఇసుక అక్రమ రవాణా ఆపి వేశారని, మరల ఈ రోజు ఇసుక అక్రమ రవాణా చేస్తుండగా లారీలను అడ్డుకున్నమనీ గ్రామస్తులు తెలిపారు. గ్రామస్థులు నిలదీయడంతో లారీలలోని ఇసుకను బైటకు వేసి పరారయ్యేందుకు లారీ యజమానులు సిద్ధమయ్యారు. ఇసుక అక్రమ రవాణా అడ్డుకట్ట వేయడానికి తాసీల్దార్ వరహాలు సీజ్ చేశారు.

# మండలంలో 7600 మందికి పింఛన్లు పంపిణీ

## పలు గ్రామాల్లో అధికారులు పింఛన్ల పంపిణీ పరిశీలన



**గరుగుబిల్లి, ఏప్రిల్ 5, మేజర్‌న్యూస్:** మండలంలోని 13 గ్రామ సచివాలయాల పరిధిలోని ఆయా గ్రామాల్లో ఎంతవరకు ఏడు వేల అరు వందల పింఛన్లను పంపిణీ చేశారు. మండలం మొత్తం ఎనిమిదివేళ నాలుగువందల ఇరవై రెండు వృద్ధాప్య, వితంతు, దివ్యాంగులు, అభయహస్తం పింఛన్లుకు గాను ఏడు వేల ఆరు వందలు పింఛన్లు పంపిణీ చేయడం జరిగిందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి పైల సూర్యనారాయణ మిగిలిన పెన్షన్లకు సంబంధించి త్వరితగతిన పంపిణీ చేయాలని ఆయా గ్రామ సచివాలయాల పంచాయతీ కార్యదర్శులకు ఎంపీడీవో సూచించారు. అదేవిధంగా దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధి గ్రస్తులు, మంచం మీద నుంచి కదలలేని వారికి ఇంటికి వెళ్లి సచివాలయం సిబ్బంది పింఛన్లను అందజేయ అందజేయడం జరిగిందని పేర్కొన్నారు.

## అంతర్రాష్ట్ర సరిహద్దు

# చెక్ పోస్ట్‌ను తనిఖీ చేసిన ఎస్పీ



**పాతపట్నం, ఏప్రిల్ 5, మేజర్‌న్యూస్:** పాతపట్నం కేంద్రం దువ్వారి వీధిలో వున్నా ప్రభుత్వ ఉన్నత పాఠశాలను శ్రీకాకుళం జిల్లా ఎస్పీ జీ ఆర్ రాధిక ఆకస్మికంగా పర్యటించారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఆ పాఠశాలలో పాతపట్నం కేంద్రానికి సంబంధించి 20-24 పోలింగ్ కేంద్రాలను ఏర్పాట్లు చేస్తున్నారు. దీనికి సంబంధించిన వసతులను ఎస్పీ పరిశీలించారు. అనంతరం ఆంధ్ర ఒరిస్సా బోర్డర్ లో ఉన్న అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ పోలీస్ సిబ్బందితో మాట్లాడుతూ ప్రతి ఒక్క వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించి తనిఖీ చేయాలని వారికి సూచించారు. ఆమెతో పాటు సిఐ నల్లి సాయి, ఎస్సై మహమ్మద్ యాసిన్ తదితరులు ఉన్నారు.

# మాజీ ఎమ్మెల్యే కోళ్ల స్వగ్రామం ఖాసాపేటలో కడుబండికి స్వాగతం

**లక్కవరపుకోట, ఏప్రిల్ 5, మేజర్‌న్యూస్:** మండలం లోని ఖాసాపేట గ్రామం లో శుక్రవారం ఎమ్మెల్యే గ్రామసందర్శన సందర్భంగా ఆయనకు గ్రామం లోని వైసీపీ కార్యకర్తలు నాయకులూ ఘనస్వాగతం పలికారు మహిళలు హారతి ఇచ్చి ఆహ్వానించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏపీ లో గడచిన 5 ఏళ్లలో సీఎం జగన్ పేద మధ్య తరగతి ప్రజలకు ఎన్నో సంక్షేమ పదకాలు అందించారు అని సంక్షేమ పథకాలు నిజంగా అందితేనే ఓటు వేయండి అని జగన్ ధైర్యంగా ఓటు అడుగుతూన్నారని ఇదే ఆయన పనికి నిదర్శనమన్నారు ఎల్ కోట మండలములో ఖాసాపేట గ్రామానికి ఒక ప్రత్యేకత ఉందని ఈ గ్రామం నుంచి ఏళ్ళు ఎమ్మెల్యేలు గా మంత్రి గా పనిచేసిన వారు వున్నారని అయినా ఈ గ్రామము లో గడిచిన 30 ఏళ్లలో అభివృద్ధి ఎక్కడా జరుగ లేదనన్నారు కనీయం మంచినీరు కూడా ఇవ్వలేదని వైసీపీ ప్రభుత్వము అధికారం లోకి వచ్చాక ప్రతీ ఇంటికి కొళాయి ఏర్పాటు చేసారని ఇంటి వద్దకే అన్ని పదకాలు అందిస్తూ అవినీతికి తావులేని పరిపాలన అందిస్తున్నారని చంద్రబాబు అలాగే ఎస్ కోట నియోజకవర్గ టీడీపీ నాయకులూ చెప్పే అబద్దాలు నమ్మవద్దన్నారు పేద మధ్య తరగతి కి చెందిన వారందరికీ సామాజిక న్యాయం చేసి అందరికి తగిన గుర్తింపు ఇచ్చిన ప్రభుత్వానికి వైసీపీ పార్టీ కి మద్దతుగా నిలవాలని విజ్ఞప్తి చేసారు తనకు ఓటు వేసి గెలిపిస్తే సీఎం జగన్ కి ఓటు వేసినట్లే అని అన్నారు ఎంపీ బొత్స జాన్సి కి ఓటు వేసి ఎంపీ గా గెలిపించి పార్లమెంటుకు పంపాలని ఎమ్మెల్యే కోరారు నేను 5 ఏళ్లుగా తానూ ప్రజలతో కలిసి వున్నానని అమెరికా వెళ్ళిపోతాను అనే ప్రచారాలు నమ్మవద్దన్నారు ఖాసాపేట పై ప్రత్యేక దృష్టి పెట్టి గ్రామం లోని సమస్యలు పరిష్కరిస్తామన్నారు ఈ కార్య క్రమం లో ఎంపీపీ గేదెల శ్రీనివాస రావు జడ్పీటీసీ వరల క్ష్మి వేలమ కార్పొరేషన్ చర్మన్ నెక్కల నాయుడు బాబు డి సి సీబీ చైర్మన్ చినరాము నాయుడు మండల వైసీపీ పార్టీ అధ్యక్షులు గుమ్మడి సత్యన్నారాయణ జామి రవి కోళ్ల కృష్ణ వెంకటరావు గోవిందా తదితరులు పాల్గొన్నారు.

# గుడ్ మార్నింగ్ కార్యక్రమంలో రెడ్డి శాంతి

**పాతపట్నం, ఏప్రిల్ 5, మేజర్‌న్యూస్:** పాతపట్నం కేంద్రంలోని శాంతి నగర్, రామ్ నగర్ తదితర వీధుల్లో ఎమ్మెల్యే రెడ్డి శాంతి శుక్రవారం ఇంటింటికి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం జగన్మోహన్ రెడ్డి తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. కులమత బేధాలు లేకుండా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించిన ఏకైక నాయకుడు జగన్మోహన్ రెడ్డి అని పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో పాతపట్నం వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పేరాడ తిలక్ కు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల పార్టీ అధ్యక్షుడు సవిరిగాన ప్రదీప్,జడ్పీటీసీ లింగాల ఉషారాణి,ఎంపీటీసీ రేణుక,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొండల అర్జునరావు, వైస్సార్సీపీ నాయకులు బి.నారాయణ మూర్తి,ఏనుగుతల సూర్యం, జోగారావు, పనుకు మోహన్ రావు,టీ సుధాకర్, పడ్డ నేతాజీ,గోకవలస రాము,అందవరపు రాజు, ఎన్ని తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పాలనకు మద్దతు తెలపండి

## - సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే రాజన్న, మావుడి బ్రదర్స్
## - సాలూరు నియోజకవర్గం - మక్కువ మండలం - కాశీపట్నం, కొండరేజూరు గ్రామం

**మక్కువ, ఏప్రిల్ 5, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి ఐదేళ్ల పాలనలో అవినీతికి తావు లేకుండా సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందజేశారని, సాలూరు నియోజకవర్గం ఎమ్మెల్యే పీడిక రాజన్నదొర, మావుడి సోదరులు అన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో శుక్రవారం మధ్యాహ్నం మక్కువ మండలంలోగల కాశీపట్నం, కొండరేజూరు గ్రామాల్లో సార్వత్రిక ఎన్నికల ప్రచారం మావుడి సోదరులుతో కలసి సాలూరు నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పీడిక రాజన్నదొర ప్రచారం నిర్వహించారు. కాశీపట్నం, కొండరేజూరు గ్రామస్తులు పెద్దయెత్తున పాల్గొని పూల మాలలతో ఘన స్వాగతం పలికి బ్రహ్మ రథం పట్టారు. ప్రజలంతా



సీఎం జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పాలనకు మద్దతు తెలపాలని, రాష్ట్రంలో సంక్షేమం అభివృద్ధి జరగాలంటే రెండు బటన్లూ ఫ్యాన్ గుర్తు మీద నొక్కి అత్యధిక మెజారిటీతో వైసీపీని గెలిపించాలని గ్రామస్థులను కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పార్టీ శ్రేణులు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి
# తెలుగుదేశం పార్టీలో చేరికలు



**బొబ్బిలి, ఏప్రిల్ 5, మేజర్‌న్యూస్:** బొబ్బిలి నియోజకవర్గం తెర్లాం మండలానికి సంబంధించి చీకటిపేట గ్రామంలో గల ప్రస్తుత వైసిపి సర్పంచ్ శ్రీమతి మూడడ్ల పార్వతి శుక్రవారం బొబ్బిలి కోటలోకి వచ్చి బేబీ నాయనా ఆద్వర్యంలో చేరారు. ఈ మేరకు నియోజకవర్గ ఇన్చార్జ్ గారైన గౌరవ శ్రీ బేబినాయన మరియు మాజీ శాసనసభ్యులు గౌరవ శ్రీ తెంటు. లక్షుంనాయుడు సమక్షంలో తెర్లాం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నర్సుపల్లి.వెంకటనాయుడు, మాజీ జెడ్పిటిసి ప్రతినిధి నర్సుపల్లి.వెంకటేష్ గారు, విజయనగరం పార్లమెంట్ మెయిన్ కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ మర్రాపు.యుగంధర్, ఇతర టిడిపి ముఖ్య నాయకులు, పెద్దలందరి మధ్యన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగుదేశంపార్టీ లోకి రావడం జరిగింది.ఆమెతో పాటుగా సుమారు 22 కుటుంబాలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలోకి తీసుకొని రావడం జరిగింది.

# చీపురుపల్లికే పరిమితం కాదు టీడీపీ జిల్లా బాధ్యత కూడా కళా కే

## - ఆత్మీయ సమావేశంలో టీడీపీ నాయకులు డిమాండ్
## - వైసీపీకి బంగాళఖాతమే దిక్కు : కళా

**చీపురుపల్లి, ఏప్రిల్ 5, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి కిమిడి కళా వెంకటరావు కేవలం చీపురుపల్లి నియోజకవర్గానికే పరిమితం కాకుండా జిల్లా పార్టీ బాధ్యతలు కూడా తీసుకోవాలని, అప్పుడే జిల్లాలో టీడీపీకి పూర్వ వైభవం వస్తుందని ఆ పార్టీకి చెందిన పలువురు నాయకులు అభిప్రాయ పడ్డారు. స్థానిక రాధా మాధవ ఫంక్షన్ హాల్ లో నియోజకవర్గ టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీ నాయకుల ఆత్మీయ సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని చీపురుపల్లి, గరివిడి, మెరకముడిదాం, గుర్ల మండలాలకు చెందిన టీడీపీ నాయకులు మాట్లాడారు. పార్టీలో సీనియర్ నాయకులు లేకపోవడం వలన నాయకులు, కార్యకర్తలు తీవ్రంగా నష్టపోయారని, ఆ నష్టాన్ని పార్టీ అధిష్టానం సీనియర్ నాయకుడు కిమిడి కళా వెంకటరావు తో భర్తీ చేశారన్న అభిప్రాయం వ్యక్తం చేశారు. పార్టీలో అందరూ బాధ్యతగా పనిచేసి ప్రతి ఓటు టీడీపీ అభ్యర్థి కిమిడి కళా వెంకటరావు కే వేసే విధంగా పని చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఎన్ డి ఏ కూటమి లో పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ ఐక్యంగా ఉండాలని చీపురుపల్లి నియోజకవర్గంలో టీడీపీ అభ్యర్థి గెలుపు కోసం కృషి





చేయాలని పిలుపునిచ్చారు.

**వైసీపీ కి బంగాళ ఖాతమే దిక్కు: కళా**

రాష్ట్రంలో టీడీపీ గెలుపు సునామీకి వైసీపీ బంగాళ ఖాతంలో కలుస్తుందని ఎన్ డి ఏ కూటమి అభ్యర్థి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు కిమిడి కళా వెంకటరావు అన్నారు. రాష్ట్రాన్ని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం దొచుకుందన్నారు. ముఖ్యమంత్రి గా చంద్రబాబు నాయుడు ని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. తోటపల్లి ప్రాజెక్టుకు ఈ ప్రభుత్వం పైసా కూడా ఖర్చు చేయకపోవడంతో కాలువల్లో చెత్తా చెదారం, మొక్కలు పేరుకు పోయాయన్నారు. కిమిడి నాగార్జున తన కుటుంబ సభ్యుడు, ఆయన భవిష్యత్ తాను చూసుకుంటానని భరోసా ఇచ్చారు.

**ఆత్మీయ సమావేశంలో కానరాని సీనియర్స్**

టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు నియోజకవర్గ ఆత్మీయ సమావేశంలో తెలుగుదేశం పార్టీ కి చెందిన సీనియర్ నాయకులు కనిపించక పోవడం కార్యకర్తల్లో చర్చనీయాంశం అయింది. పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే గద్దె బాబురావు, మరో సీనియర్ నాయకుడు కె త్రిమూర్తుల రాజు తదితర సీనియర్ నాయకులతో పాటు బీజేపీ, జనసేన కి చెందిన పలువురు నాయకులు సమావేశానికి రాకపోవడంపై పలు అనుమానాలకు తావిస్తోంది కార్యకర్తలు చర్చించుకున్నారు. ఆత్మీయ సమావేశం విజయవంతం అయినప్పటికీ సీనియర్లు లేని లోటు భర్తీ చేయలేకపోయారని పలువురు కార్యకర్తలు అసంతృప్తి వ్యక్తం చేశారు.

## అంటరానితనానికి వ్యతిరేకంగా
# పోరాడిన యోధుడు జగ్జీవన్ రామ్



**రావికమతం, ఏప్రిల్ 5, మేజర్‌న్యూస్:** భారతదేశంలో అంటరానితనం రూపుమాపడానికి స్వతంత్ర సమరయోధుడు, సంఘసంస్కర్త బాబు జగ్జీవన్ రామ్ కృషి చేశారని ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ మంజూటి రాజబాబు తెలిపారు. మండలంలో కొత్తకోటలో అరుంధతి సేవ సంఘం ఆధ్వర్యంలో జగజ్జీవన్ రామ్ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలో అలంకరించి ఘనంగా నివాళులు అర్పించారు. అంటరానితనం నశించాలని, ప్రజాస్వామ్య దేశంలో ప్రతి ఒక్కరికి సమన్యాయం ఉండాలని క్యాబినెట్ మంత్రిగా పార్లమెంట్లో బలంగా ధన గళం వినిపించిన వ్యక్తి జగజ్జీవన్ రామ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎత్తుల రాజబాబు మంజెటి రాము పందల దేవా, జి సత్య దేవా తదితరులు పాల్గొన్నారు.